

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 6, అక్టోబర్ 2026 16 పేజీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి పుష్కరాలు 2027 విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు-2027 పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూగోదావరి పుష్కరాలు- 2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి, కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

8 లో



గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించాలి

పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలి

ఉన్నతాధికారుల ప్రతిరోజు పనులు పర్యవేక్షించాలి : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పుష్కర పనులకు పరుగు

2 లో

దసరా వచ్చింది.. వాటా రాలేదు!

బోనస్‌పై ఇంకా స్పష్టత కరవు



35-36 శాతం ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్

రూ.1,10, 250 పీఎల్ఆర్.. అది దీపావళి బోనస్ ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికుల దసరా లాభాల వాటా బోనస్ ఎప్పుడు ఖరారవుతుంది? సంస్థ వార్షిక లాభాల్లో కార్మికులకు ఎంత శాతం కేటాయిస్తారన్న దానిపై ఇంకా అధికారిక నిర్ణయం వెలువడ లేదు. దీంతో కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో లాభాల వాటాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాతే చెల్లింపులు జరిగేవి. ఈసారి కూడా అధికారిక ప్రకటన కోసం కార్మికులు, సంఘాలు ఎదురు చూస్తున్నాయి. పీఎల్ఆర్ వేరు..ఇటీవల కోల్‌కతాలో జరిగిన సమావేశంలో ఖరారైన రూ.1,10,250 పీఎల్ఆర్‌ను సింగరేణి దసరా లాభాల వాటాగా భావించ కూడదు. అది కోల్‌ఇండియా పరిధిలో దీపావళి సందర్భంగా చెల్లించే పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు. సింగరేణి కార్మికులకు ఇవ్వాల్సిన వార్షిక లాభాల వాటా దీనికి భిన్నమైన అంశం.

రండి బాబు రండి... మందులిస్తాం!

చీటీలో మందులకు బదులు వేరేవి

ప్రిస్క్రిప్షన్ లేకున్నా అమ్మకాలు

డిస్కౌంట్ పేరుతో మందుల దందా

అడ్డగోలుగా వెలుస్తున్న ఫార్మసీలు

కొరవడిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ

2లో



కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త : సమాజంలో రోజురోజుకు మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రజలలో అనారోగ్యంతో పాటు కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా, డాక్టర్ దగ్గరికి వెళ్లడం లేదంటే ఫార్మసీకి వెళ్లి మందులు తీసుకుని వాడడం పరిపాటిగా మారింది. సాంప్రదాయ వైద్యాలు, సహజమైన వైద్య పద్ధతులు, ప్రాకృతిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు ఇంగ్లీష్ మందులు (డ్రగ్) వాడడం అలవాటుగా మారింది. మరికొందరైతే అడ్వాన్స్ గా కొనుక్కొని, ఇంట్లో నిల్వ ఉంచుకుంటు న్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న ఫార్మసీలు మందుల దందాకు తెర లేపుతున్నాయి.

రండి బాబు రండి... మందులిస్తాం!

చీటీలో మందులకు బదులు వేరేవి.....

ప్రజలు అనారోగ్యం బారిన పడగానే, దగ్గరలో ఉండే డాక్టర్ ను కానీ, వారికి నచ్చిన ఆసుపత్రిలో గాని కన్సల్టేషన్ తీసుకుంటారు. తదనంతరం డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్ లోని మందులను అదే ఆసుపత్రికి చెందిన ఫార్మసీలో కొనుక్కుంటారు. కార్పొరేట్ ఫార్మసీలలో మందులపై డిస్కౌంట్ ఇస్తుండడంతో, వినియోగదారులు ఆ మందుల దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఫార్మసిస్టులు డాక్టర్ రాసిన కంపెనీ మందులకు బదులు వేరే కంపెనీకి చెందిన మందులు ఇస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో ఫార్మసీ నిర్వాహకులు ఇచ్చే మందులు, డాక్టర్ రాసిన మందులు ఒకే ఫార్ములాకు చెందిన మందులు అని నమ్మపలుకుతుండడంతో, వారి మాటలు నమ్మి ప్రజలు మందులు విక్రయిస్తున్నారు. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే విక్రయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, షెడ్యూల్ కిందకు వచ్చే ఔషధాలు తదితరాల విక్రయాల్లో నిబంధనలను పాటించడం అవసరం. రోగి అడిగాడనే కారణంతో మందులు ఇవ్వడం, ఒక బ్రాండ్ స్థానంలో మరో బ్రాండ్ ఇవ్వడం, వైద్యుడి సూచనకు భిన్నంగా మందులు మార్చడం వంటి వ్యవహారాలు జరిగితే రోగి ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఈ మందులు వాడటం వల్ల వినియోగదారులకు ఏ సమస్య రానంతవరకు పరిస్థితులు సాధారణంగానే ఉంటాయి. కానీ మందుల వాడటం వల్ల వినియోగదారునికి ఏదైనా కొత్త సమస్య ఎదురైనప్పుడు ఈ బాగోతమంతా బట్టబయలవుతోంది.

ప్రిస్క్రిప్షన్ లేకున్నా అమ్మకాలు.....

డాక్టర్ రాసిన మందుల చీటీ (ప్రిస్క్రిప్షన్) ఉంటేనే ఫార్మసీ నిర్వాహకులు మందులు అమ్మాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతున్నారు. ప్రజలు వారి ఆరోగ్య సమస్యను ఫార్మసీలో చెప్పగానే నిర్వాహకులు వెంటనే వారికి ఏదో ఒక మందు అమ్మేస్తున్నారు. ఈ మందులు అమ్మినట్లు రసీదులు కూడా ఉండవు. కొందరు వినియోగదారులైతే సాధారణంగా తరచుగా వచ్చే ఆరోగ్య సమస్యలకు ముందస్తుగానే మందులు కొనుక్కొని ఇంట్లో నిలువ చేసుకుంటున్నారు. ఇలా చేయడం అత్యంత ప్రమాదకరం.

డిస్కౌంట్ పేరుతో మందుల దందా.....

ఫార్మసీల ముందు నెలకొల్పిన డిస్కౌంట్ బోర్డులతో ప్రజలను ఆకర్షించి మందుల దందాను నడిపిస్తున్నారు. బయట మార్కెట్ ధర కంటే భారీగా తగ్గింపు ఇస్తామంటూ ప్రచారం చేస్తూ మందుల విక్రయాలు సాగిస్తున్నారు. కొన్ని ఫార్మసీలు మందుల గరిష్ట చిల్లర ధరపై 10, 20, 30 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. పెద్ద మొత్తంలో మందులు కొనుగోలు చేసే వారికి మరింత డిస్కౌంట్ ఇస్తామంటూ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. వినియోగదారులు ధర తగ్గిందనే ఉద్దేశంతో అదే దుకాణాన్ని ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ డిస్కౌంట్ వెనుక అసలు లెక్క ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల అవగాహనరాహిత్యంతో పట్టణంలో ఫార్మసీ మందుల వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మందులపై తగ్గింపు ఇవ్వడం మాత్రమే సరిపోదు. తగ్గింపు ఎలా ఇస్తున్నారు? నిబంధనలను పాటిస్తూ విక్రయిస్తున్నారా? సరైన బిల్లు ఇస్తున్నారా? అర్హత కలిగిన ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందులు విక్రయిస్తున్నారా? అన్నదే అసలు ప్రశ్న. ఆరోగ్యంతో ముడిపడిన ఔషధాల విక్రయంలో డిస్కౌంట్ కంటే నాణ్యత, భద్రత, పారదర్శకత, చట్టబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకు మందులు అందుతున్నాయనే భావన కలుగుతుండగా, మరోవైపు ఔషధ విక్రయ రంగంలో నిబంధనలకు విరుద్ధమైన వ్యవహారాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

అడ్డగోలుగా వెలుస్తున్న ఫార్మసీలు.....

వైద్య వ్యాపారానికి కరీంనగర్ పెట్టింది పేరు. పట్టణంలో ఎన్ని ఆసుపత్రులు ఉంటే అంతకు మించి ఫార్మసీలు ఉంటాయి. డాక్టర్ తో గానీ, ఆసుపత్రి తో గానీ సంబంధం లేకుండా కార్పొరేట్ స్థాయిలో మందుల దుకాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. ప్రతీ గల్లీలో కిరాణా షాపుతో సమానంగా ఫార్మసీలు ఉంటున్నాయి. ఫార్మసీ నిర్వహణకు సంబంధిత ఔషధ చట్టాలు, నిబంధనల ప్రకారం లైసెన్సులు, అర్హత కలిగిన ఫార్మసిస్ట్ లు తదితర అవసరాలు ఉంటాయి. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఫార్మసీలు వేగంగా నెలకొల్పి, విస్తరిస్తున్న తీరు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

కొరవడిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ.....

ఔషధ విక్రయాలపై నియంత్రణకు వ్యవస్థ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు, అకస్మిక తనిఖీలు, రికార్డుల పరిశీలన, ప్రిస్క్రిప్షన్ విక్రయాల తనిఖీ వంటి చర్యలు కీలకం. ఫార్మసీల సంఖ్య పెరుగుతున్న కొద్దీ పర్యవేక్షణ కూడా అదే స్థాయిలో పెరగాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా ఏర్పడుతున్న మెడికల్ షాపుల్లో లైసెన్స్, ఫార్మసిస్ట్ అర్హత, నిల్వ సదుపాయాలు, ఫ్రిజ్ అవసరమైన మందుల నిర్వహణ, కొనుగోలు, విక్రయ రికార్డులు వంటి అంశాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ, నామమాత్రంగానే తనిఖీలు జరుగుతున్నాయి. ఫార్మసీలపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సాధించకపోతే ప్రజలను మరింత ప్రమాదంలో పడవేసినట్లు అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫార్మసీ వ్యాపారాన్ని నియంత్రిస్తారా? లేదా? ఎదురు చూడాల్సిందే! -!



ప్రతి ఫిర్యాదుపై సత్వర న్యాయం అందించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గ్రీవెన్స్ డేలో బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రతి ఫిర్యాదుపై చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల నుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

దసరా వచ్చింది.. వాటా రాలేదు!

బోనస్‌పై ఇంకా స్పష్టత కరవు

35-36 శాతం ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్

రూ.1,10,250 పీఎల్ఆర్.. అది దీపావళి బోనస

ప్రభుత్వ ప్రకటన కోసం కార్మికుల ఎదురుచూపు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికుల దసరా లాభాల వాటా బోనస్ ఎప్పుడు ఖరారవుతుంది? సంస్థ వార్షిక లాభాల్లో కార్మికులకు ఎంత శాతం కేటాయిస్తారన్న దానిపై ఇంకా అధికారిక నిర్ణయం వెలువడలేదు. దీంతో కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో లాభాల వాటాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాతే చెల్లింపులు జరిగేవి. ఈసారి కూడా అధికారిక ప్రకటన కోసం కార్మికులు, సంఘాలు ఎదురు చూస్తున్నాయి. పీఎల్ఆర్ వేరు..ఇటీవల కోల్‌కతాలో జరిగిన సమావేశంలో ఖరారైన రూ.1,10,250 పీఎల్ఆర్‌ను సింగరేణి దసరా లాభాల వాటాగా భావించ కూడదు. అది కోల్‌ఇండియా పరిధిలో దీపావళి సందర్భంగా చెల్లించే పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు. సింగరేణి కార్మికులకు ఇవ్వాల్సిన వార్షిక లాభాల వాటా దీనికి భిన్నమైన అంశం.శాతం ఎంత?ఈ ఏడాది సింగరేణి లాభాల్లో 35 నుంచి 36 శాతం వరకు కార్మికులకు వాటా ఇవ్వాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత లాభాల వాటా చెల్లింపులను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా తగిన శాతం ప్రకటించాలని కోరుతున్నాయి. అయితే ప్రభుత్వం నుంచి అధికారికంగా శాతం ఖరారైనట్లు ఇప్పటివరకు ప్రకటన లేదు.బకాయిల ప్రభావం?సింగరేణికి విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు, సంస్థ ఆర్థిక నిర్వహణపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో లాభాల వాటా చెల్లింపుపైనా ఆసక్తి నెలకొంది. ఇదే సమయంలో దసరా అడ్వాన్స్‌గా రూ.25 వేల చెల్లింపు, నెలవారీ వేతనాల చెల్లింపులు వంటి అంశాలపైనా కార్మికుల్లో చర్చ సాగుతోంది. అయితే ఆర్థిక ఒత్తిళ్ల కారణంగానే లాభాల వాటా ఆలస్యమవుతోందని అధికారికంగా నిర్ధారణ కాలేదు.ప్రకటన కోసం నిరీక్షదసరా సమీపిస్తున్నా లాభాల వాటాపై నిర్ణయం వెలువడకపోవడంతో కార్మిక సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. సింగరేణి సాధించిన వార్షిక లాభాల నుంచి కార్మికులకు రావాల్సిన వాటాను వెంటనే ప్రకటించి, చెల్లింపుల తేదీని స్పష్టం చేయాలని కోరుతున్నాయి. రూ.1,10,250 పీఎల్ఆర్ ప్రకటించిన నేపథ్యంలో.. సింగరేణి లాభాల వాటాపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ప్రధానంగా మారింది.

అథ్లెటిక్స్ పోటీల్లో జూపిటర్ పాఠశాల విద్యార్థులు

జూలపల్లి,ప్రభాతవార్త: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో జూలపల్లి మండల కేంద్రంలోని జూపిటర్ పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు.జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జూపిటర్ పాఠశాల విద్యార్థినులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.10 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో పాల్గొన్న కందుల శ్రీలక్ష్మీ ప్రసన్న లాంగ్‌జంప్, 60 మీటర్ల పరుగు పందెం,200 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రతిభ కనబరిచి మూడు విభాగాల్లోనూ జిల్లా ప్రథమ స్థానాలు సాధించింది.అదేవిధంగా జూపిటర్ పాఠశాలకు చెందిన కళ్లెం కీర్తన 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీలక్ష్మీ ప్రసన్న,కీర్తనలు అక్టోబర్ నెలలో కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్మగట్టయ్య మాట్లాడుతూ.. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జూపిటర్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జూపిటర్ పాఠశాల ప్రిన్సిపాల్ అందే కుమార్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి సబ్‌జూని యర్ అథ్లెటిక్స్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయంతో జూపిటర్ పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



విద్యార్థుల భద్రతపై

నిరంతర పర్యవేక్షణ ఉండాలి

పారిశుద్ధం, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు బాధ్యతగా తీసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని, ఎలుకలు, పాముల కాట్లు, ఆహార కలుషిత ఘటనలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 10 రోజులకు ఒకసారి రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వంట సరుకులు, కూరగాయలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే వినియోగించాలని, సాధారణ ఆహార పట్టికను తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. డార్మిటరీలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, కిటికీలకు మెష్ ఏర్పాటు, పరిసరాల్లో క్రమం తప్పకుండా పొగమంచు పిచికారీ చేపట్టాలని సూచించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆహార వ్యర్థాలను క్రమబద్ధంగా పారవేసే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ సిబ్బంది తాగునీటి నాణ్యతను తరచూ పరిశీలిం చాలని, విద్యాసంస్థల్లోని చిన్నచిన్న సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అవసరమైన చిన్నపాటి పనుల కోసం ఎంపీడీవోల వద్ద నిధులు అందుబాటులో ఉంచుతామని, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు సంబంధిత పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు ఆడే సమయంలో కూడా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవాంఛనీయ ఘటనలు జరిగిన తర్వాత స్పందించకుండా ముందుగానే రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఈవో శారద, సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

పెద్దపల్లిలో కల్తీ మటన్ దందా..

రోగాల బారిన పడిన గొర్రె, మేక మాంసంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం!

మాంసంపై కానరాని వెటర్నరీ స్టాంపింగ్..

దాబాలు, హోటళ్లకు కిలోల కొద్దీ సరఫరా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు, వెటర్నరీ తనిఖీలు గాలికి...

ఇప్పటికైనా స్పందించి ఉక్కుపాదం మోపాలని స్థానికుల డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే దారుణమైన అక్రమ దందా కొనసాగుతున్నట్లు సమాచారం. పట్టణంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా కల్తీ మాంసం అమ్మకాలు సాగుతున్నాయి. చనిపోయిన, రోగాల బారిన పడిన గొర్రెలు, మేకలను రహస్యంగా కోసి మార్కెట్లో యథేచ్ఛగా అమ్ముతున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కొందరు వ్యాపారులు ఈ ప్రమాదకర మాంసాన్ని నేరుగా స్థానిక దాబాలకు, హోటళ్లకు పెద్ద ఎత్తున సప్లై చేస్తున్నారనే సమాచారం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

నిబంధనలకు తిలోదకాలు..

బైక్‌లపై అనారోగ్య గొర్రెల తరలింపు... నిబంధనల ప్రకారం మార్కెట్లో విక్రయించే మాంసాన్ని వెటర్నరీ వైద్యులు పూర్తిగా పరీక్షించి, అది వినియోగానికి సురక్షితమని నిర్ధారించిన తర్వాతే మున్సిపల్ కార్యాలయ స్టాంప్ వేయాలి. ఆ స్టాంప్ ఉన్న మాంసాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలి. కానీ పెద్దపల్లి పట్టణంలో మాత్రం ఈ నిబంధనలను ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు నడవలేని స్థితిలో ఉన్న రోగగ్రస్త గొర్రెలు, మేకలను బైకులపై రహస్యంగా తరలించి, చాటుమాటుగా కోసి వాటి మాంసాన్ని ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు.



మోసపోతున్న మాంసం ప్రియులు..

అనారోగ్యంపాలు చేస్తున్న వైనం... ఎలాంటి అనుమానం రాకుండా రెగ్యులర్‌గా తాము వెళ్లే మటన్ షాపులనే నమ్మి ప్రజలు మాంసం కొనుగోలు చేస్తుండగా, వ్యాపారులు మాత్రం వినియోగదారుల అమాయకత్వాన్ని, నమ్మకాన్ని క్యాష్ చేసుకుంటూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేగాకుండా కిలోకు రూ.800 నుంచి రూ.1000 వరకు పట్టణంలో ఒక్కో షాపులో ఒక్కో ధరతో మాంసాన్ని విక్రయిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. ఈ కలుషిత, రోగాల బారిన పడిన మాంసాన్ని తిని ఇప్పటికే కొందరు మాంసం ప్రియులు అనారోగ్యం బారిన పడుతున్నట్లు తెలుస్తోంది.నిద్రమత్తు వీడని మున్సిపల్ అధికారులు..

ఉక్కుపాదం మోపాలని డిమాండ్...

ఇంత జరుగుతున్నా పెద్దపల్లి మున్సిపల్ అధికారులు, సిబ్బంది మాత్రం విషయాలు తెలిసినా పట్టించుకోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్, వెటర్నరీ అధికారులు స్పందించి, అక్రమ మటన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ప్రజల ప్రాణాలను హరిస్తున్న కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి

పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

మైనర్ డ్రైవింగ్, ముగ్గురు ప్రయాణం, సిగ్నల్ ఉల్లంఘనలపై నిఘా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలను తగ్గించేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గోదావరిఖని 1 టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్, పెద్దపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లు, మలుపులు, కూడళ్లు, రద్దీ ప్రదేశాలను గుర్తించి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టాలని డీసీపీ అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలతో కలిసి రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాల అక్రమ పార్కింగ్‌ను నియంత్రించాలని ఆదేశించారు. వ్యతిరేక దిశలో వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ముగ్గురు ప్రయాణించడం, సిగ్నల్ దాటడం వంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటోలు, పాఠశాల వ్యాన్లు, బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో విద్యార్థులను తరలించకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, ప్రమాదకర ప్రాంతాల్లో వాహనదారులకు ముందుగానే సమాచారం అందేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణ రక్షణకు పోలీస్ శాఖ, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో నిరంతర చర్యలు చేపట్టాలని డీసీపీ ఆదేశించారు. సమావేశంలో రామగుండం సీఐ కృష్ణ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.





నేత్రదాత జంగ సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో రెడ్డినగర్‌లో నేత్రదాత కీ.శే. జంగ సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. జంగ సుధాకర్ రెడ్డి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించడంతో, ఆయన భార్య పుష్ప, కుమారుడు-కోడలు రఘువీరారెడ్డి-వనజ, కుమార్తె-అల్లుడు రచన-రంజిత్ రెడ్డిలను గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు, డాక్టర్ మేరుగు భీష్మాచారి జ్ఞాపికను అందజేసి నేత్రదానం వంటి మహోన్నత కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె. శ్రీనివాస్, కుమార్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డితో పాటు గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

ఘనంగా కాకా 97వ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ప్రజా జీవితంలో చేసిన సేవలను స్మరించుకున్నారు. పేదలు,కార్మికులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,ఎంపీఓ శేషయ్య సూరి,మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి,మండల విద్యాధికారి ఎస్. లక్ష్మణ్,ఎస్సారెస్పీ ఏఈలు సూర్య, లక్ష్మణ్, మండల పశువైద్యాధికారి అభిలాష్ రెడ్డి,ఏపీఎం సుధాకర్,డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి తదితర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలురామగుండం ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని రామగుండం ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు సూచించారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణించకుండా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయరాదని స్పష్టం చేశారు. రహదారులపై వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించి మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లకు వాహనం ఇచ్చిన పక్షంలో వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రామరాజు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఆదర్శ పాఠశాల

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాల కు చెందిన 6వ తరగతి విద్యార్థిని దొడ్ల లక్షణ 9వ తరగతి విద్యార్థిని సాదుల మానస జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్12 విభాగంలో దొడ్ల లక్షణ లాంగ్ జంప్ మరియు 300 మీటర్ల పరుగు పోటీల్లో రెండింటిలోనూ ద్వితీయ స్థానం సాధించింది. అదేవిధంగా, అండర్14 విభాగంలో సాదుల మానస 80 మీటర్ల పరుగు మరియు 600 మీటర్ల పరుగు పోటీల్లో రెండింటిలోనూ ద్వితీయ స్థానం సాధించి ప్రతిభను చాటింది.ఈ ఘన విజయంతో లక్షణ రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ మరియు 300 మీటర్ల పరుగు పోటీలకు, అలాగే మానస 80 మీటర్ల మరియు 600 మీటర్ల పరుగు పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య, ఉపాధ్యాయులు, పి.డి., విద్యార్థులు తల్లిదండ్రులు విజేతలను అభినందించారు

రామప్పకు మైనింగ్ ముప్పు లేదా..?

గోదావరిఖని, ప్రభాతవార్త: రామప్ప ఆలయానికి సమీపంలో సింగరేణి చేపట్టనున్న మైనింగ్‌తో నిజంగానే ముప్పు లేదా..? ముప్పు లేదని సింగరేణి యాజమాన్యం చెబుతున్నా.. దీనిపై శాస్త్రీయ అధ్యయనాల నివేదికలు రావాల్సి ఉంది. ములుగు జిల్లా వెంకటాపూర్‌లో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్తామని సంస్థ స్పష్టం చేసింది.భారత పురావస్తు శాఖతో పాటు ఇతర ప్రతిష్ఠాత్మక సంస్థలు చేసే శాస్త్రీయ అధ్యయనాలు, వాటి నివేదికల ఆధారంగానే తదుపరి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి తెలిపింది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ చట్టబద్ధమైన, పర్యావరణహిత మైనింగ్ కార్యకలాపాలకే కట్టుబడి ఉంటామని యాజమాన్యం స్పష్టం చేసింది. దీంతో వెంకటాపూర్ ఓసీపీ ప్రతిపాదనపై జరగనున్న శాస్త్రీయ అధ్యయనాల నివేదికలపై ఆసక్తి నెలకొంది.

బీజేపీ కిసాన్ మోర్చా నిజామాబాద్ జగిత్యాల జిల్లాల ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త :

ఇందూర్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గారి సూచనల మేరకు సైకిల్ యాత్ర చేపట్టిన నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల కిసాన్ మోర్చాల అధ్యక్షులు పాట్కూరి తిరుపతిరెడ్డి, బద్ధం తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో 9వ రోజు పూర్తి చేసుకొని కోరుట్ల పట్టణానికి చేరుకున్న సందర్భంగా కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌరస్తా వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అనూప్ రావు, ఐఎంఏ రాష్ట్ర వైద్య మహిళా విభాగ చైర్మన్ డాక్టర్ స్వీతి అనూప్ లు పాల్గొని వారిని సన్మానించారు బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ వారికి పూలతో సత్కరించి పాదాభి వందనం అనంతరం నాయకులు మాట్లాడుతూ చేతకాని మోసపూరితమైన దొంగ హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ మెడలు వంచైన మా హక్కులను మేము సాధించుకుంటామని, రైతులకు ఇస్తామన్న హామీలను ఇచ్చేవరకు



అవసరమైతే అసెంబ్లీ దాకా కూడా సైకిల్ యాత్ర చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి సుదవేని మహేష్, ఎండోమెంట్ కన్వీనర్ మాడవేణి నరేష్ ,కిషన్ మోర్చా అధ్యక్షులు మామిడి మల్లేష్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, మ్యకల గణేష్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, మైదం సత్యనారాయణ, కార్యదర్శులు నారవేణి విజయ్ ఒళ్ళుజి నాగేష్ బీజేవైఎం అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, దామ శ్రావణ్, బలరాం బిజెపి, బిజెవైఎం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కస్తూరిబా పాఠశాలలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



అంగన్వాడీ సీడీపీవో ఆధ్వర్యంలో మేడిపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 9వ పోషణ మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాల ఇన్‌చార్జి వాణిశ్రీ నేతృత్వంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ నేటి కిశోర బాలికలే రేపటి తల్లులని, వారి ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వివిధ శాఖల సమన్వయంతో అందించే సేవలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఐసిపిఎస్ బాలల పరిరక్షణ అధికారి సురేష్ మాట్లాడుతూ 0 నుండి 18 సంవత్సరాల పిల్లలకు జీవించే హక్కు ఉన్నదని, ఏ సమస్యలైన ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.. హెల్త్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ,సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. బాలికలకు వ్యాసరచన, ఇతర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడిపిఓ జయప్రద, సూపర్వైజర్స్ షైనీ మాథ్యూ, భాగ్యలక్ష్మి, హెల్త్ భారతలక్ష్మి, ఏఎన్ఎం స్వరూప, ఆశ, సుశీల టీచర్స్ శారద, గీత, స్వప్న, నర్మద, పిల్లలు పాల్గొన్నారు.

ఆరేళ్లుగా అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :

పార్టీ మండల అధ్యక్షుడిగా గత ఆరేళ్లుగా మేడిపల్లి, భీమారం మండలాల్లో తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించే క్రమంలో అండగా నిలిచిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆరేళ్ల రాజకీయ ప్రయాణంలో మేడిపల్లి మండలానికి కొంతకాలం, అనంతరం భీమారం మండలానికి మండల అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు చూపిన



ప్రేమ, ఆప్యాయతలు, గౌరవమర్యాదలు తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, మద్దతుగా నిలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, భీమారం, మేడిపల్లి మండలాల ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు తన వంతు కృషి చేస్తానని నరేష్‌రెడ్డి పేర్కొన్నారు.

అండర్19 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ చాటారు. అక్టోబరు 26న కరీంనగర్‌లోనీ అంబేద్కర్ స్టేడియం లో జరిగిన అండర్-19 బాలికల ఖోఖో పోటీల్లో కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం, విద్యార్థినుల ప్రతిభను కళాశాల ప్రిన్సిపాల్ నాగసుధ రాణి, ఉపాధ్యాయులు, పీడీ పవన్ అభినందించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని , రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పతకాలు సాధించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, న్యాయవాది కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డి మామలు సురకంటి నారాయణ రెడ్డి, సురకంటి జలపతిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు మనోహర్‌రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధవేణి భూమేష్, బొడ్డు మల్లయ్య, మహమ్మద్ నజీర్, మునుగురి వినోద్, కాటిపల్లి మల్లారెడ్డి, అల్లకొండ గంగాధర్, కాటిపల్లి భూమయ్య, కమ్మరి గంగాధర్, తునికి నవీన్, గోడిశెల రాజు, ఎర్ర మహేష్ తదితరులు ఉన్నారు.

కోరుట్ల వార్త

ప్రజావాణిలో 8 ఫిర్యాదులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమము ఏర్పాటు చేయగా ప్రజా వాణిలో 8 ఫిర్యాదులు అందినట్లు ఆర్డీవో జీవాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జివాకర్ రెడ్డి మాట్లా డుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ భూమేశ్వర్, ఎడిఏ కే.ధనలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నీరటి మల్లేశం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నీరటి మల్లేశం ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెక్కపల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా తోకల నర్సయ్య, కొత్తపెల్లి అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులను కూడా పార్టీ నియమించింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు నీరటి మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీకి అంకిత భావంతో సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

గడ్డం వెంకటస్వామికి ఘన నివాళి

భీమారం /మేడిపల్లి, ప్రభాతవార్త



వెంకటస్వామి 97 వ జయంతి సందర్భంగా ఉమ్మడి మండలాల్లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. త్యాగం, సేవ, పోరాటం, ప్రజా సంక్షేమానికి ప్రత్యేకగానిలిచిన ఆయన జయంతి సందర్భంగా నెల్లుట్ల ప్రభాకర్ మాట్లాడుతూ 1929 అక్టోబర్ 5న జన్మించిన వెంకటస్వామి పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించినప్పటికీ సామాన్య ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. పేదలకు గృహ వసతి, విద్య, కార్మికుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విద్యాభివృద్ధికి కూడా విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, కల్వకోట రాజు, సర్పంచ్ పుల్లూరి ఉమారాణి , ఉప సర్పంచ్ బింగి స్వామి, గుమ్మడి మధు, అంబేద్కర్ సంఘ సభ్యులు, రాకేష్, రవితేజ, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

పేద, మధ్యతరగతి పిల్లలకు
కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం

రూ. 200 కోట్లతో రామునిపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి పిల్లలకు కార్పొరేట్ స్థాయికి దీటైన నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం రామునిపల్లి వద్ద రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల పిల్లలు ఒకే వేదికపై విద్యాభ్యాసం చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 70 కోట్లు మంజూరు చేసి పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు నిర్మించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుండా తన ప్రైవేటు పాఠశాలలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. రామునిపల్లిలో అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతోందని, ఇందులో 2560 మంది విద్యార్థులకు విద్య అందించడంతోపాటు హాస్టల్, ఆట స్థలం, భోజనశాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారం అందించే విధానాన్ని 2 నెలల క్రితం ప్రారంభించామని, టిఫిన్‌తోపాటు 3 రోజులు పాలు, 3



రోజులు రాగిజావా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా ఏ రాష్ట్రంలోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు కాలేదని, తెలంగాణలోనే ఈ పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ విద్యార్థులకు సంవత్సరానికి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు ఖర్చవుతుండగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బీఈడీ పట్టాలు పొంది నిష్ణాతులుగా ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు.. బెల్టులు

గోదావరిఖని, ప్రభాతవార్త: హనుమాన్‌నగర్‌లోని ఎంపీపీఎస్ అడ్డగుంట పల్లి పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బెల్టులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కొంకటి స్వప్న పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు వాటిని అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి అల్పాహార పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని స్వయంగా వడ్డించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పౌష్టికాహారం విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అల్పాహారం, పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి. గోపికృష్ణ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

16 మంది అధికారులు హాజరు.. అందిన దరఖాస్తు ఒక్కటే

జూలపల్లి,ప్రభాతవార్త: మండల స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు.ఈ మేరకు సోమవారం జూలపల్లి మండల కేంద్రంలో నోడల్ అధికారి, ఎంపీడీవో పద్మజ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన 16 మంది అధికారులు హాజరైనప్పటికీ, కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే అందడం గమనార్హం.పెద్దాపూర్ పెద్ద చెరువు సమస్య ను పరిష్కరించాలి.జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ప్రజావాణిలో ఎంపీడీవో పద్మజకు దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామానికి పెద్ద చెరువు ఎంతో కీలకమని, చెరువు నీటిపై ఆధారపడి పలువురు రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు.చెరువుకు సంబంధించిన సమస్యల కారణంగా నీటి నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.చెరువు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు నీటిని సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, ఎంపీఓ శేషయ్య సూరి,మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్. లక్ష్మణ్, ఎస్సై రెస్పీ ఏఈ లు సూర్య, లక్ష్మణ్, మండల పశువైద్యాధికారి అభిలాష్ రెడ్డి,ఏ ఎస్సై లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాస్,వెలుగు ఏపీఎం సుధాకర్,డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం.. విద్యాభివృద్ధే లక్ష్యం

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు..

మహిళా సంఘాలకు రూ.6.94 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు..

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం..

రూ.70 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.6.94 కోట్ల రుణాల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేశామని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేలా పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ బస్సులు, ఇందిరా మహిళా క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల భూపతిపూర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా చైతన్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించామని గుర్తుచేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేలా నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిఅనంతరం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరే రామ హరే కృష్ణ ట్రస్టు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే పనులకు వెళ్లిపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు కళాశాలలో ప్రవేశాలు, ఉత్తీర్ణత శాతం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



తలెత్తుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. వారానికి ఆరు రకాల అల్పాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేశామని విజయరమణారావు తెలిపారు. కాంపౌండ్ వాల్స్, నూతన భవనాలు, మరుగుదొడ్లు, ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు.నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, పిల్లర్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఏడాదిలో పనులు పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ ఎంతటి పుష్పలత, మార్కెట్ చైర్మన్, సింగిల్‌విండో చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం: సర్పంచ్, ఎంపీడీవో

ఓదెల,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓదెలలో సోమవారం ప్రారంభించారు కళాశాల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిటివో అనిల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుంచి ఉదయమే కళాశాలకు వచ్చే విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేద,



జాతీయ స్థాయి క్రీడలకు కనగర్తి విద్యార్థి

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒళ్ళే అక్షయ్ కార్తి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. నవంబర్‌లో జరిగే 20వ జాతీయ అంతర్జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2026లో పాల్గొనను న్నాడు. ఇటీవల జరిగిన ఎన్ఐడిజేఏయం జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో 16 సంవత్సరాల బాలుర విభాగం జావెలిన్ త్రోలో 40.34 మీటర్ల దూరం విసిరి అక్షయ్ కార్తి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఓదెల ఎంఈఓ ఎర్ర రమేష్ తెలిపారు. ఆరో తరగతి నుంచి అథ్లెటిక్స్‌లో సాధన చేస్తున్న అక్షయ్ గత ఐదేళ్లలో ఏడుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. జాతీయ స్థాయి పోటీల కోసం పిడి శ్రీ విష్ణు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ, డైట్‌తో సాధన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామం నుంచి జాతీయ స్థాయికి విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని సర్పంచ్ చొప్పరి సంధ్యా కుమార్, ఉపసర్పంచ్ మచ్చ సాయి రాణి, పాలకవర్గ సభ్యులు అభినం దించారు.



సేవా మార్గంలో తోట రాజారాం దంపతులు

దుర్గామాత ఉత్సవ విగ్రహానికి రూ.55 వేల విరాళం కుమారుడి జ్ఞాపకార్థం సామాజిక సేవలకు అంకితం

మల్లాపూర్, ప్రభాతవార్త



సేవ చేయడానికి పదవి అవసరం లేదని, సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి అందించాలనే మంచి మనసు ఉంటే చాలనే విషయాన్ని మల్లాపూర్ మండలానికి చెందిన తోట రాజారాం-సరస్వతి దంపతులు ఆచరణలో చూపిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, విద్యార్థులకు సహాయం చేయడం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటునందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం ద్వారా వారు సేవా కార్యక్రమాల్లో తమదైన గుర్తింపు పొందారు.దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు రూ.55 వేల విలువైన ఉత్సవ విగ్రహాన్ని అందించి తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. గతంలోనూ వైకుంఠ రథం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు ఫర్నిచర్, క్రీడాకారులు, క్రీడా టోర్నమెంట్లకు సహా పలు కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించారు.కుమారుడి జ్ఞాపకమే సేవకు స్ఫూర్తికుమారుడిని కోల్పోయిన విషాదాన్ని గుండెల్లో దాచుకున్న రాజారాం-సరస్వతి దంపతులు ఆయన జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్నారు

ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కాకా వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, తెలంగాణ ప్రాంతానికి ఆయన అందించిన సేవలను, ముఖ్యంగా పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు.కాకా వెంకటస్వామి ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహానీయుడని నాయకులు కొనియాడారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, అంజిరెడ్డి, కోట దుర్గరాజు, జెట్టి లక్ష్మణ్, లవ్ కుమార్, శ్రీనివాసరావు, పసి బేగ్, జాజర్ల రాజగోపాల్, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు అండగా కాషాయ దళం సైకిల్ యాత్ర

మెట్ పల్లి లో చెరుకు,పసుపుకొమ్మలతో బీజేపీ ఘనస్వాగతం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



బీజేపీ కిసాన్ మోర్చా నిజామాబాద్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం మెట్ పల్లి కి చేరుకుంది. మెట్‌పల్లిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనీకెల నవీన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు డాక్టర్ అనూప్ రావు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ లు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని పాత బస్టాండ్-వెల్లుల్ల రోడ్డు వద్ద చెరుకు కర్రలు, పసుపు ఆకులతో యాత్రికులకు అపూర్వ స్వాగతం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకు రైతులను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. తక్షణమే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో సైకిల్ యాత్ర కొనసాగుతోందన్నారు. మంగళవారం షుగర్ ఫ్యాక్టరీ వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించండి

మల్లాపూర్ ప్రభాతవార్త:



టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు ఆధ్వర్యంలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు రైతుల బృందం సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గత సంవత్సరం పండించిన చెరుకు పంట కామారెడ్డి షుగర్ ఫ్యాక్టరీ తరలించగా 350 రూపాయల అదనపు చార్జీలు రైతులు భరించారని దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వంచే వాటిని ఇప్పించాలని రైతులు కోరగా మంత్రి స్పందించి త్వరలోనే రైతులకు అదనపు చార్జీలు అందిస్తామని తెలిపినట్లు చెరుకు రైతుల బృందం తెలిపారు. వరికి అదనపు బోనస్ ఇవ్వగలరు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం సోమారెడ్డి, మహబూబ్,జాల రెడ్డి, నారాయణరెడ్డి, జీవన్ లింగ రెడ్డి గంగారెడ్డి తదితరులున్నారు,

టేకు చెట్ల దొంగతనం ముఠా అరెస్ట్

132 దుంగలు స్వాధీనం

ఎండపల్లి ప్రభాతవార్త



టేకు చెట్లను దొంగతనంగా నరికి తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారని ధర్మపురి సీఐ ఎ. రాంనర్సింహారెడ్డి తెలిపారు.ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన పోనుగంటి రామరావు తన పొలంలోని రెండు టేకు చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి ఎత్తుకెళ్లారని వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సూచనలతో ధర్మపురి సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. ఈ రోజు వెల్గటూర్ గ్రామ శివారులో తనిఖీలు చేస్తుండగా టేకు దుంగలను తరలిస్తున్న ముఠాను పట్టుకున్నారు. అవైజ్, ఖాజీ రహమాన్ అలీ, అర్షద్, షౌకత్ అలీ. వీరు కూలీ పనులు చేసుకుంటూ ఆదాయం సరిపోకపోవడంతో టేకు చెట్ల దొంగతనానికి పథకం వేసుకున్నట్లు విచారణలో తేలింది. రాత్రి సమయాల్లో జనసంచారం తక్కువగా ఉన్న చోట టేకు చెట్లను ఎలక్ట్రిక్ రంపంతో నరికి ఆటోలో తరలించి గోదాముల్లో నిల్వ చేసి విక్రయించేవారని తెలిసింది. మేడిపల్లి, జగిత్యాల రూరల్, మల్యాల పోలీస్ స్టేషన్ పరిధుల్లో కూడా ఇదే తరహా దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుల వద్ద నుండి మొత్తం 132 టేకు దుంగలు, ఒక అశోక్ లేలాండ్ ఆటో, ఒక బైక్, చెట్లు కోసే ఎలక్ట్రిక్ మిషన్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు.

మెట్‌పల్లి వార్త





జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలి

టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మెట్ పల్లి అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

టియుడబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారంజర్నలిస్టులందరికీ వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరుతూ మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాసి పంపించారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డుల సదుపాయం కల్పించాలని, ఈజేహెచ్ఎస్ స్కీమ్‌ను పునరుద్ధరించి జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షుడు లక్కం మల్లేష్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కాటం నాగరాజు, ఎలగందుల గోపి గౌడ్, బిజ్జారపు నవీన్, పుల్ల శ్రీనివాస్ గౌడ్, బండారి శివ, బిజ్జరపు రఘు, మ్యడారపు మారుతి, స్మరన్ బాబు, నరేందర్, రత్నాకర్,రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన రంగ రాజశేఖర్-శ్రీదేవి దంపతులు, ఆర్యవైశ్య సంఘం మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం తొలిసారిగా తమ నివాసానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంబాబు మరెన్నో ఉన్నత పదవులు అ ది. ం ో వి ా ం చా ల ని ఆకాంక్షి ంచారు

బాధిత కుటుంబాలకు కోరుట్ల ఎమ్మెల్యే పరామర్శ



మల్లాపూర్ ప్రభాతవార్త,

మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించి ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈమెరకు చిట్టాపూర్ నడికుడ సిరిపూర్ గ్రామాలలో ఇటీవలే మరణించిన అనారోగ్య బారిన పడిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచులు సంపతి శంకరమ్మ ఆశాలు, తూర్పు సమత రాజన్న,నాయకులు డీలర్ మల్లయ్య, బద్ద అంజిరెడ్డి ముధం శరత్, లింగస్వామి గౌడ్, మేకల సతీష్ ,శరత్, లింగస్వామి, గోవిందు నాయక్, లింగంపల్లి జలంధర్, తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగవంతం చేయాలి

80 ఫీట్ల రోడ్డు, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

ఆలయ పనులపై సీఎం ప్రత్యేక దృష్టి

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ విస్తరణలో భాగస్వామ్యం కావడం అదృష్టం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఐడీఓసీలో అధికారులతో సమీక్షా సమావేశం..

హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, 80ఫీట్ల రోడ్డు నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయం తదితర నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సోమవారం వివరించగా, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్షి చి.. అధికారులకు పలు సూచనలు చేశారుశ్రీ విధుశేఖర భారతి స్వామి, సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ విస్తరణ పనులను చేయాలని ఆదేశించారు.అధికారులందరూ ఈ పనులు తమవిగా భావించి పూర్తిస్థాయిలో నిమగ్నమై వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రతి వారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. వాటిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి అధికారి తన బాధ్యతల కాలంలో ఆలయ నిర్మాణం పనుల్లో భాగస్వామ్యులు కావడం ఎప్పటికీ గుర్తు ఉండిపోతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఈఈ భీమ్లానాయక్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎం శ్రీనివాస్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వీటీఏడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 115 అర్జీలు స్వీకరించారు. అర్జీల ను సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 03 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారుఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకురాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు . అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్లుగా గుడిసెల్లోనే పట్టా మంజూరు చేయాలని తహశీల్దార్ కు వినతి

తంగళ్లపల్లి మండలం రాళ్లపేట గాంధీనగర్ కాలనీ వాసుల ఆవేదన.

. తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం రాళ్లపేట గ్రామం గాంధీనగర్ కాలనీలో నివసిస్తున్న 20 కుటుంబాలకు పట్టా మంజూరు చేయాలని కోరుతూ కాలనీ వాసులు ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.మైనార్టీ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు షేక్ బాబు అలీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ప్రజావాణిలో ఈ వినతిపత్రం ఇచ్చి తమ గోడును వివరించారు.రాళ్లపేట గ్రామ శివారులోని గాంధీనగర్ కాలనీ లో సర్వేనెంబర్ 32లో గత 15 సంవత్సరాలుగా చిన్న చిన్న గుడిసెలు వేసుకుని నివసిస్తున్నామని తెలిపారు.గ్రామ పంచాయతీ నుండి ఇంటి నంబర్లు, నల్లా కనెక్షన్లు కూడా ఇచ్చారని, కానీ ప్రభుత్వ స్థలానికి పట్టా సర్టిఫికెట్ లేకపోవడంతో శాశ్వత ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టా లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా తమకు అందడం లేదని, తమ యందు దయతలచి ఇండ్ల స్థలాలకు పట్టా మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ బాబు అలీ,ఆస్మా, రేష్మ,రిజ్వానా,షాహిదా,హసీనా,ఆమీనా బీ, అజీమా తదితర మహిళలు పాల్గొన్నారు.

వెల్జీపూర్ కు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు సీఎం,ఎమ్మెల్యే

చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గ్రామస్థులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెల్జీపురం గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో గ్రామ కాంగ్రెస్ శ్రేణులు,రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని నవీన్‌కుమార్ మాట్లాడుతూ..గత పదేళ్లుగా గ్రామ రైతులు లోవోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యుత్ సమస్య కారణంగా పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు.సమస్యను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సబ్‌స్టేషన్ మంజూరు చేయించారని అన్నారు.సబ్‌స్టేషన్ మంజూరుతో గ్రామ రైతుల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వెల్జీపురం గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గుండ వెంకటేశం,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లకొమటి శంకర్‌యాదవ్,వార్డు సభ్యుడు బోజ్జ శ్రీనివాస్,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



జిల్లాలో అత్యధిక పనులు చేయించిన సెస్ డైరెక్టర్‌గా అంజిరెడ్డి కి గుర్తింపు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండలములో అత్యధిక పనులు చేయించిన మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డికి జిల్లాలో మొదటి స్థానము లభించింది.ముస్తాబాద్ మండల రైతుల సమస్యలను పరిశీలించి,వారికి సకాలములో ట్రాన్స్ఫార్మర్ల ను అందించి 5 కోట్ల 51 లక్షల 38 వేల 613 రూపాయల పనులు చేయించి జిల్లాలోనే సెస్ డైరెక్టర్ లలో ముందంజలో వున్నాడు.

శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల కమిటీ ఎంపిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులుగా గొల్లపెల్లికి చెందిన ఓర్పుల రాములు యాదవ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిరికొండకు చెందిన పయ్యావుల బాలరాజు,ప్రధాన కార్యదర్శిగా తిప్పాపూర్ గ్రామానికి చెందిన అజయ్,వెల్జీపూర్ కు చెందిన జుర్రు రాజయ్య కార్యదర్శిగా అనంతారంకు చెందిన రాజశేఖర్ కోశాధికారిగా ఎంపికయ్యారు.సభ్యులుగా ఆయా గ్రామాలకు చెందిన కొమురయ్య, కుంటయ్య,శ్రీనివాస్,మహేష్,ఎల్లయ్యలు ఎన్నికయ్యారు.సంఘ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని అధ్యక్షులు రాములు యాదవ్ పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి గ్రామస్తుల ఆపన్నహస్తం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన ఓరగంటి దేవయ్య కుమారుడు అనిల్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ జుట్టు శేఖర్,గ్రామ పెద్దలు పరామర్శించి ఓదార్చారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్థుల నుంచి తమకు తోచినంత మేరకు ఆర్థిక సహాయాన్ని సేకరించారు.సేకరించిన రూ.20 వేల 500 ఆర్థిక సహాయాన్ని సోమవారం అనిల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మనోహర్‌రెడ్డి,ఓరగంటి లక్ష్మయ్య,ఓరగంటి పర్శరాములు,ఓరగంటి మహేశ్‌తో పాటు కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గోదావరి పుష్కరాలు 2027 విజయవంతంగా నిర్వహించాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి పుష్కరాలు 2027 విజయవంతంగా నిర్వ హించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు-2027 పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు-2027ను విజయవంతంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి, కోటి లింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు, ఘాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ధర్మపురి పుష్కర ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, మొత్తం రూ.226.41 కోట్ల మేర వివిధ శాఖల పనులకు నిధులు కేటా యించినట్లు తెలిపారు. ఇందులో ఎండో మెంట్స్, ఇరిగేషన్, పీఆర్ఈడీ, ప్రజారోగ్యం, నీటి సరఫరా-పారిశుధ్యం, టూరిజం, ఆర్అండ్బీ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పనులు వివరాలు సంబంధిత అధికారులు వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో బోర్నపెల్లి, కమ్మునూరు, చిత్తవేణి గూడెం మరియు గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే ప్రజలకు, భక్తులకు కావలసిన వసతులు, పుష్కఘాట్లు, రోడ్లు, విద్యుత్ పనులను వేగవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లా డుతూ గోదావరి పుష్కరాలు -2027ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని పుష్కర ఘాట్లు, రహ దారులు, పార్కింగ్ ప్రాంతాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, పోలీస్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధి కారులను ఆదేశించారు.జిల్లాలోని ధర్మపురి, వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, బీర్పూర్, రాయికల్ మండలాల్లోని పుష్కర ఘాట్లకు సంబంధించి ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను మెరుగు పరచడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు చేపడు తున్నట్లు కలెక్టర్ వివరించారు. ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో ఘాట్ల అభివృద్ధికి ఇరిగేషన్ శాఖ ద్వారా పనులు చేపడుతున్నామని, ధర్మపురి వద్ద 470 మీటర్ల మేర కొత్త ఘాట్లు, కోటిలింగాల వద్ద 210 మీటర్ల మేర కొత్త ఘాట్లకు సంబంధించిన పనులు మంజూర య్యాయని తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, కోటిలింగాల ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులకు ఎండోమెంట్స్ శాఖ ద్వారా చెరో రూ.10 కోట్ల చొప్పున నిధులు మంజూరై పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ధర్మపురి మున్సిపాలిటీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్ల మేర పనులు చేపడుతున్నామని, అదేవిధంగా నీటి సరఫరా, పారిశుధ్య సౌకర్యాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.పుష్కరాల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల భద్రతకు అవసరమైన పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు తదితర అంశాలకు కూడా ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్య వంతమైన పుష్కర అనుభవం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, మెట్ పెల్లి ఆర్డీవో నరసింహా రావు, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిపోలు, సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలు పటిష్టంగా అమలు చేయాలి

ఆహార వ్యాపార సంస్థల లైసెన్సులు, నాణ్యత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో మిని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో చిన్నారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, స్ట్రీట్ ఫుడ్, మెస్‌లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ విధానాన్ని పరిశీలించాలని, ప్రజలకు అందించే తాగునీటి శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేలా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని, చిన్నారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, మెస్‌లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించే సంస్థలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ విధానం, ప్యాకేజింగ్ తదితర అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆహార పదార్థాల విక్రయాలను నిరోధించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు అందించే తాగునీటి శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నీటి వనరులు, సరఫరా వ్యవస్థలు, తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. ఆహార భద్రత నిబంధనలపై వ్యాపార సంస్థల నిర్వాహకులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, డిపివో మదన్ మోహన్, డి డబ్ల్యు ఓభాస్కర్ సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



అంగన్వాడి సేవలపై అవగాహన కల్పించాలి

జగిత్యాల సిడిపిఓ జయప్రద.



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై ఆరోగ్య లక్ష్మి సభ్యులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జగిత్యాల సిడిపిఓ జయప్రద అన్నారు. సోమవారం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ జయప్రద మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులపై ఉందన్నారు. కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించడంలో పిల్లల బరువు, ఎత్తు తీయడంలో సహకరించాలని కోరారు. ప్రతి నెల పిల్లల బరువులను తీయడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయవచ్చని ఈ విషయంలో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత రాణి, అంగన్వాడి టీచర్ యతీశ్వరి, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్త సంధ్య, కమిటీ సభ్యులు సాంబారి కళావతి, రాపర్తి ధనలక్ష్మి, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

సీడీపీఓ జయప్రద



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల తారకరామా నగర్ 1 అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ జయప్రద ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ, కేవలం గర్భధారణ సమయంలోనే కాకుండా చిన్ననాటి నుంచే సరైన పోషకాహారం తీసుకోవడం మంచి అలవాట్లను అలవర్చు కోవడం వల్ల శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండి ఆరోగ్యవంతమైన శిశువుకి జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లల్లో రక్తహీనత లోపం లేకుండా తగిన ఆహారాన్ని అందించాలని సూచించారు.ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండి,వారు ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే వివాహాలు జరిపించాలని కోరుతూ బాల్య వివాహ నిరోధక చట్టంపై తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. కుటుంబంలో తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులందరూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించగలరని,ఇంట్లో ఉన్నంత సమయం వీలైనంత తక్కువగా ఫోన్ వినియోగిస్తే కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య,ఐసీపీఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ కడారి శ్రావణ్,చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్ రజిత,ఆశా కార్యకర్త లలిత,గర్భిణులు, తల్లులు,పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామి(కాకా)జయంతి వేడుకలు

కరీంనగర్ కలెక్టరేట్ ప్రభాతవార్త:

కార్మికులు,పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి,సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు.కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని, కార్మికులకు "డిగ్నిటీ ఆఫ్ లేబర్" గౌరవం లభించాలనే భావనతో!! వెంకటస్వామి చేసిన సేవలను పలువురు కొనియాడారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విశేషంగా



కృషి చేశారని, ప్రతి మనిషి మనుగడకు ఆహారం, దుస్తులు, నివాసం అత్యంత ముఖ్యమైనవని గుర్తించి, పేదలు, గుడిసెల్లో నివసించే ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.





ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

కొత్తపల్లి అక్టోబర్ 5(ప్రభావత వార్త)

సమాజానికి జ్ఞానం నైతికత మానవతా విలువలను అందించే శక్తివంతమైన మార్గదర్శకులు ఉపాధ్యాయులని గురువు చూపిన మార్గం విద్యార్థి జీవితానికి వెలుగుబాటగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి విద్యార్థిని మాత్రమే కాదు, ఒక మంచి పౌరుడిని కూడా తీర్చిదిద్దుతాడని, వారి అంకితభావం, సహనం, సేవా స్ఫూర్తి విద్యా వ్యవస్థకు బలమైన పునాది అని వారు అభివర్ణించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం, వారి ప్రాధాన్యతను గుర్తించడం ప్రధాన ఉద్దేశ్యమని ఉత్తమ ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను, ఉత్తమ విద్యార్థులు ఉత్తమ సమాజాన్ని నిర్మిస్తారని అన్నారు వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి విద్యారంగ అభివృద్ధిపై అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను నరేందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

కీహోల్ విధానంలో విజయవంతమైన గుండె బైపాస్ శస్త్రచికిత్స

ప్రతిమ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో అరుదైన వైద్య విజయం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రతిమ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు సిటీ సర్జన్ డాక్టర్ సాయి నాగలక్షి మ్మ తెలిపారు. సోమవారం ప్రతిమ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కోరోనరీ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్న రాయపూర్ దీను అనే రోగికి సాధారణ బైపాస్ సర్జరీకి భిన్నంగా మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ (కీహోల్ విధానం) ద్వారా బైపాస్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ సాయి నాగలక్షి మ్మ సిటీ సర్జన్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ.. రోగి గుండె రక్తనాళాల ప్రారంభ భాగంలోనే తీవ్రమైన బ్లాకేజీలు ఉండటంతో స్టెంటింగ్ చేయడం సాధ్యపడలేదని తెలిపారు. దీంతో అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.సాధారణ ఓపెన్ హార్ట్ సర్జరీలో ఛాతీ ఎముకను తెరవాల్సి ఉండగా, ఈ శస్త్రచికిత్సలో ఛాతీ ఎముకను కోయకుండా అతి చిన్న కోత ద్వారా ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యులు వివరించారు. చిన్న ఇన్సిషన్ ద్వారానే రెండు గ్రాఫ్ట్‌లను అమర్చి రోగికి సంపూర్ణ బైపాస్ (టోటల్ రీవాస్కులరైజేషన్) అందించినట్లు తెలిపారు.క్లిష్టమైన గుండె సమస్యకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి విజయవంతంగా చికిత్స అందించడం తమ వైద్య బృందానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్సా ర్పొరేట్ ఆసుపత్రుల్లో అధిక వ్యయంతో కూడుకున్న ఈ ఆధునిక గుండె శస్త్రచికిత్సను పేద కుటుంబానికి చెందిన రోగికి ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా అందించినట్లు వైద్యులు తెలిపారు. ఆధునిక వైద్య సేవలు ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా పేదలకు కూడా అందుబాటులో ఉండేలా ఆసుపత్రిలో సేవలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.గుండె బైపాస్ శస్త్రచికిత్సలతో పాటు వాల్వ్ మార్పిడి, వాల్వ్ సంబంధిత శస్త్రచికిత్సలను కూడా మినిమల్లీ



ఇన్వేసివ్ (కీహోల్) విధానంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వైద్య బృందం వెల్లడించింది.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందుబాటులో ఉన్న ఈ ఆధునిక వైద్య సేవలను అర్హులైన పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో డా. జాన్ ఇజ్రాయిల్- ప్రిన్సిపాల్, డా. సి.ఎన్. ప్రసాద్ మెడికల్ సూపరింటెండెంట్, ప్రసాద్ రావు ప్రతిమ రిజిస్ట్రేరర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ , డా. సాయి నాగలక్షి మ్మ - సీటీ సర్జన్, డా. నిఖిల్ - కార్డియాక్ అనస్థీషియా తదితరులు పాల్గొన్నారు. నా భర్తకు పునర్జన్మను ఇచ్చిన ప్రతిమ ఆసుపత్రికి కృతజ్ఞతలు: మాది సిర్పూర్ కాగజ్‌నగర్ సమీపంలోని ఈజ్గాం గ్రామం. నా భర్త భీమ్‌రావుకు ఒక్కసారిగా ఛాతినొప్పి, చెమటలు వచ్చాయి.కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు.వారి సూచనతో అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు వెంటనే స్పందించి అత్యవసరంగా శస్త్రచికిత్స చేశారు.పెద్ద కోత లేకుండా కీహోల్ అనే విధానంలో ఆపరేషన్ చేయడం మాకు ఎంతో ఊరటనిచ్చింది.దేవుడి దయతో, ప్రతిమ ఆసుపత్రి వైద్యులు, మేడమ్, సిబ్బంది సకాలంలో చికిత్స అందించి నా భర్త ప్రాణాలను కాపాడారు.మా భర్తకు పునర్జన్మ ఇచ్చిన ప్రతిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి జీవితాంతం రుణపడి ఉంటామని మా యొక్క కృతజ్ఞతలు.

దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీయే శ్రీరామరక్ష

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను దోచుకున్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త :

దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీయే శ్రీరామరక్ష అని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గత గ్రామ శాఖ అధ్యక్షులుగా కొనసాగిన వారికి సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి మేధావులు, సమర్థులైన ప్రధానులను అందించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్‌సింగ్ వంటి ప్రధానులు తమదైన పాలనా ముద్ర వేశారని గుర్తుచేశారు. అయోగ్యుల పాలనలో దేశం అధోగతి పాలవుతుందని విమర్శించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపించారు. దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆశీర్వదిస్తే ఆ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి పార్టీ, గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిందన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు. నియోజకవర్గ కార్యకర్తల కృషితోనే తాను ఎమ్మెల్యేగా గెలుపొందాన్ని, వారి సేవలను జీవిత కాలం మర్చిపోనని ప్రతి కాంగ్రెస్ నేతకు రుణపడి



ఉంటాన్నారు. గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు.కార్యకర్తల అండతోనే కాంగ్రెస్ పార్టీ బలంగా నిలుస్తోందని, పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ప్యాక్స్ అధ్యక్షులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, గంగుల రామిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్‌రావు, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచులు మీస సత్యనారాయణ, ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్‌గౌడ్, బోళ్ల మురళీధర్, గొల్లెన కొమురయ్య, మాడ తిరుపతిరెడ్డి, తోట శ్రీనివాస్, బొట్ల కిషన్, కిశోర్, కనకం సంపత్, దూలం దేవేంద్ర, బుర్ర శ్రీకాంత్, కనకం అశోక్, కోండ్ర సురేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కలెక్టర్ కు వినతి



కరీంనగర్, ప్రభాతవార్త :

కరీంనగర్ రూరల్ మండలం,బద్దిపల్లి, వెలిచాల గ్రామంలో నిర్మించిన 2500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు రాగుల శిరీష ,గుండ శకుంతల, కందకట్ల స్వరూప లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో 2500 వందల ఇండ్లు బద్దిపల్లి, వెలిచాల గ్రామంలోనిర్మించారు.. కానీ ఆ ఇండ్లలో ఎవరు కూడా నివసించడం లేదు.. అవి నీరు ప్రయోగంగా ఉన్నాయి... నిరుపయోగంగా ఉన్న ఇండ్లను అర్హులైన వారికి మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామని, ప్రభుత్వం వితంతువు, ఒంటరి మహిళలకు ఈ ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే వారిని కూడా ఆదుకున్నట్టు ఉంటుందని మేము కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని సమన్వయంగా కోరుతున్నామని తెలిపారు

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు పట్టివేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకుని, కేసులు నమోదు చేశారు.కరీంనగర్ రూరల్ ఎస్సై ఎ. లక్ష్మారెడ్డి తన సిబ్బందితో కలిసి మండల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కరీంనగర్ వైపు ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. వద్ద ఒక ట్రాక్టర్, దుర్వేడు వద్ద రెండు ట్రాక్టర్లు, లారీ అసోసియేషన్ సమీపంలో మరో ట్రాక్టర్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అదుపులో యజమానులు, డ్రైవర్లు:ఈ అక్రమ రవాణాకు సంబంధించి గొబ్బల విశ్వనాథరెడ్డి, గొబ్బల విలాసరెడ్డి, దాసరి సంపత్, వీర్ల సంపత్, సప్పట్ల సంపత్, పున్న గంగరాజు, దాసరి శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, నిందితులను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏడు రోజుల సేవా శిబిరం విజయవంతం సేవా భావమే విద్యార్థులకు ఆభరణం

కమలాపూర్: ప్రభాత వార్త

.కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ జి. కుమార్ అధ్యక్షతన, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఎ. జ్యోతి ఆధ్వర్యంలో ఈ ముగింపు కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వాణి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఆచార్యులు ప్రత్యేక అతిథులుగా హాజరై స్వచ్ఛంద సేవకులను అభినందించారు.సేవా భావం పెంపొందుతుంది ప్రధాన ఆచార్యులుఈ సందర్భంగా. ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఏడు రోజుల పాటు గూడూరు గ్రామంలో స్వచ్ఛంద సేవకులు చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు.అనంతరం కార్యక్రమ అధికారి ఎ. జ్యోతి మాట్లాడుతూ.. ఏడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. శ్రమదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, అవగాహన కవాతులు, ఆరోగ్య శిబిరాలు, మత్తు పదార్థాల వ్యతిరేక ప్రచారం, ఇంటింటి సర్వే వంటి కార్యక్రమాల



ద్వారా గ్రామ ప్రజలకు చైతన్యం కల్పించామని తెలిపారు. ఈ శిబిరం విజయవంతానికి సహకరించిన గ్రామ ప్రజలకు, అతిథులకు, ఆచార్యులకు, సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్య అతిథి సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ.. గ్రామంలో స్వచ్ఛంద సేవకులు చేసిన సేవలను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలని, సేవా గుణాన్ని జీవితాంతం కొనసాగించాలని సూచించారు.అనంతరం స్వచ్ఛంద సేవకులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను చాటారు. పాటలు, నాట్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు, కళాశాల ఆచార్యులు, పాఠశాల ఆచార్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఘనంగా 'అంగన్ వాడి ఉత్సవాలు'

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఖిసేవా సంకల్ప్ అభియాన్ఖి కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపల్లిలో 'అంగన్ వాడి ఉత్సవాలు' ఘనంగా జరిగాయి. హుజురాబాద్ 10వ వార్డు కౌన్సిలర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కోలుగురి సుమలత కన్వీనర్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపల్లి పరిధిలోని బూత్ నెంబర్ 24, 25లలో గల అంగన్ వాడి కేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నాయకులు, కార్యకర్తలు సమావేశమై ఈ ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను, సేవా సంకల్ప్ అభియాన్ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరి తిప్పబత్తిని రాజు,



నాయకులు గంట సంపత్, కొలుగూరి అనిల్, క్యాస వెంకటేష్, యాట రాజేష్ ఖన్నా, చతర్ సింగ్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్య

బిజెపి నాయకులు

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని బిజెపి నాయకులు అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవ సంకల్ప అభియాన్ లో భాగంగా జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు దొంతరవేణి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, రంగమ్మపల్లి అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, మంచి ఆహార పదార్థాలు అందించే విధంగా కృషి చేయాలని అంగన్వాడి టీచర్లను,ఆయాలను ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గర్భిణులకు మా ఇంటి ఆడపడుచుల చీరలు గాజులు, పసుపు కుంకులతో సన్మానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



సంకల్పంతో అన్ని అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కో ఆర్డినేటర్, అంకుశాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమారస్వామి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, మాచనపల్లి గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్ లు,బిజెపి నాయకులు నాగపూరి విక్రమ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంగిడిపల్లి గ్రామస్తుల వినూత్న నిరసన రోడ్డుపైనే వంటా వార్పు

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో ధర్నా, వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు.గుంతలమయంగా మారిన రహదారికమలాపూర్ నుండి పంగిడిపల్లి వరకు ఉన్న రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై కంకర తేలడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు.ముఖ్యంగా హెచ్ పి సి ఎల్ గ్యాస్ ప్లాంట్ కు చెందిన భారీ లారీలు నిరంతరం తిరగడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిని, గుంతలు పడి ప్రయాణానికి పనికిరాకుండా పోయిందని ఆరోపించారు.గత ఆరు సంవత్సరాలుగా ఈ సమస్యపై ఎన్నోసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు.రోడ్డుపైనే ధర్నా పోలీసులు అడ్డుకోవడంతో వంటా వార్పుతమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మొదట గ్రామస్తులు రోడ్డు పక్కన టెంట్ వేసి ధర్నాకు ప్రయత్నించారు. అయితే పోలీసులు అక్కడ టెంట్ వేయకుండా అడ్డుకోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు నేరుగా రహదారిపైనే బైఠాయించి ధర్నా చేపట్టారు.నిరసనలో భాగంగా రోడ్డుపైనే పొయ్యిలు పెట్టి వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. రహదారి వేసే వరకు తమ పోరాటం ఆపేది లేదని, ఇక్కడి నుంచి కదిలేది లేదని



గ్రామస్తులు హెచ్చరించారు.సర్పంచ్ మద్దతుఈ నిరసన కార్యక్రమానికి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ సంఘీభావం తెలిపారు. పంగిడిపల్లి గ్రామస్తుల డిమాండ్ న్యాయమైనదని, వెంటనే అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి గ్రామస్తులు కమలాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు సంఘీభావం వ్యక్తం చేసి ధర్నాలో పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించండి

ఎంపీడీవోకు వాకర్స్ వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో వాకర్స్ సభ్యులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి, దానికి బదులుగా గుడ్డ, జూట్ సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, వాకర్స్ సభ్యులు శ్రీనివాస్, సాయి, సారయ్య, వేల్పుల రత్నం, మట్టెడ ప్రకాష్, రాజమోళి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిని పరామర్శించిన ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల అనిల్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నేరుగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, కనుకులగిద్ద గ్రామ సర్పంచ్ సంధ్యారాణిసంపత్, ఉప సర్పంచ్ బలరాం, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు 14

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త



హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు వచ్చాయని హుజురాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి తూర్పాటి సునీత అన్నారు. ఇందులో రెవెన్యూ 3, హౌసింగ్ 5, విద్యుత్ 1, మున్సిపాలిటీ 4, ఎక్సైజ్ 1 శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకా సేవలు ఎనలేనివి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఈ ప్రాంత అభివృద్ధికి, అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి అందించిన సహకారం, ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, మండల ప్రెసిడెంట్ కె. కిరణ్, పలువురు వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లాభాల లెక్క ఎప్పుడు?

సింగరేణి కార్మికుల వాటాపై స్పష్టత కరువు

దసరాలోపు 36 శాతం చెల్లించాలి

జాప్యం చేస్తే ప్రజాభవన్ ముట్టడి : టీబీజీకేఎస్ నేతల హెచ్చరిక



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు దాటినా.. గత ఏడాది సంస్థ ఆర్జించిన లాభాలెంతో కార్మికులకు ఎందుకు చెప్పడం లేదని టీబీజీకేఎస్ నాయకులు ప్రశ్నించారు. లాభాల వివరాలను వెల్లడించడంతో పాటు కార్మికులకు దక్కాల్సిన వాటాపై ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దసరాలోపు లాభాల వివరాలు ప్రకటించి 36 శాతం వాటా చెల్లించకపోతే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య హెచ్చరించారు.సోమవారం గోదావరిఖని ఏరియా వర్క్‌షాప్ ఆవరణలో కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడారు. సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత కోసం కార్మికులు ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తయిన తర్వాత కూడా లాభాలపై స్పష్టమైన ప్రకటన లేకపోవడం కార్మికుల్లో సందేహాలకు తావిస్తోందన్నారు. సంస్థ ఆర్జించిన లాభాల వివరాలు, కార్మికులకు చెల్లించాల్సిన వాటాపై యాజమాన్యం బహిరంగంగా ప్రకటించాలని కోరారు.సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించడం ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయమని నాయకులు పేర్కొన్నారు. ఈసారి కూడా దసరా పండుగలోపు 36 శాతం లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు. పండుగ సమీపిస్తున్నా చెల్లింపుపై స్పష్టత లేకపోవడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు.లాభాల వివరాలను తక్షణమే ప్రకటించి వాటా చెల్లించకపోతే ఆందోళనను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరిం చారు. అవసరమైతే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. సింగరేణి కార్మికుల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న నాయకులు కూడా లాభాల వాటాపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ జనగామ మల్లేష్ ఆధ్వర్యంలో హెచ్ఓడీ జితేందర్‌సింగ్‌కు లాభాల వాటా చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొండ్ర అంజయ్య, గడ్డి శ్రీనివాస్, ఎస్. రాజలింగు, సీహెచ్. మధుకర్‌రెడ్డి, సీహెచ్. కుమారస్వామి, ఎస్. మల్లేష్, కే. రవి, ఎం. భాస్కర్, ఆర్. కిరణ్, కే. రాజు, సీహెచ్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ మద్రాస్‌లో గాయత్రి విద్యార్థినికి సీటు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఐఐటీ మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని కోలేటి కనిష్క బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో సీటు సాధించడం అభినంద నీయమని గాయత్రి జూనియర్ కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసిన కోలేటి కనిష్క ఐఐటీ మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సుకు ఎంపికైంది. ఈ సందర్భంగా కనిష్క మాట్లాడుతూ కళాశాల అధ్యాపక బృందం తనపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు నాణ్యమైన బోధన, నిరంతర మార్గదర్శ కత్వం అందించడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపారు. తన విజయానికి సహకరించిన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ కోలేటి కనిష్కను అభినందించారు. విద్యార్థిని విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. కనిష్క భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించిన మహానేత కాకా

ఘనంగా జి. వెంకటస్వామి 97వ జయంతి వేడుకలు



ఓదెల,ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత, మాజీ కేంద్ర మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ జి. వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలను సోమవారం ఓదెల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాకా చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పరితపించిన ప్రజానాయకుడిగా కాకా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచిన ఆయన సేవలు ఆదర్శప్రాయమన్నారు. కాకా ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కాకా కుటుంబ సభ్యులు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు అంకితమయ్యారని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రాంత అభివృద్ధికి ముందుచూపుతో ప్రణాళికలు రూపొందిస్తూ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసరపు ఐలయ్య గౌడ్ జంగం కొమురయ్య బోడకుంట నందన రాజయ్య మల్లేశం నరసయ్య మల్లయ్య రాజేశం తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



మోడీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట

అంతర్గాం, ప్రభాత వార్త : నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యా రాణి పోచం అన్నారు. సోమవారం రామగుండం పట్టణం లో ని విద్యుత్ నగర్, ఏ పవర్ హౌస్ వద్ద గల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పలువురు గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం కార్యక్రమం లు నిర్వహించి ఈ మేరకు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని ఏర్పడిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ సారధ్యం లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలు మహిళల ఆరోగ్యం,గర్భిణీ లు, బాలింతల సంక్షేమం చిన్నారుల ఎదుగుదల లక్ష్యంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం గర్భిణీ లు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గర్భిణీ లు, బాలింతలు, పిల్లల సంక్షేమ ్న కోసం అంగన్వాడీ లకు తన సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా రామగుండం నియోజకవర్గం పరిధిలో మరిన్ని సేవా కార్యక్రమం లను నిర్వహిస్తామని సంధ్యా రాణి తెలిపారు. కార్యక్రమం లో నాయకులు ఊరగొండ అపర్ణ, జక్కుల పద్మ, పరకాల మురళి, శ్రీలత, లగిశెట్టి సబిత, కందుల స్వరూప, బరుపటి నారాయణ, పాల్గొన్నారు...

తహసిల్దార్ కార్యాలయంలో కాక జయంతి వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త: జీ. వెంకటస్వామి (కాక) జయంతిని పురస్కరించుకొని ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆర్ఐ లు గౌతమ్ చంద్రమోళి జూనియర్ అసిస్టెంట్ సాయి తోపాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని జీ. వెంకటస్వామి చేసిన సేవలను స్మరించుకున్నారు.



పెద్దపల్లి వార్త



బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు గడ్డం వెంకటస్వామి

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కార్మికుల సమస్యలపై జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకట స్వామి 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గడ్డం వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, కార్మికుల సంక్షేమానికి గడ్డం వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మర ణీయమని కొనియాడారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పెద్దపల్లి, ప్రభాతవార్త: మహిళల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 5వ వార్డులో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు మహిళలకు నూతన బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించిన ఈ కానుకతో మహిళల ముఖాల్లో నవ్వులు వెలిశాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుజ్జుల కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే పేద మహిళలకు ఇందిరమ్మ చీరలను కానుకగా అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ లింగారావు, పిడుగు సంపత్‌తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి 21వ వార్డు శాంతి నగర్‌కు చెందిన తీగల కృష్ణ గౌడ్ కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సోమవారం పరామర్శించారు. తీగల కృష్ణ గౌడ్ చిత్ర పటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుని సోదరుడు చంద్రహాస్ గౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లెనెట్టి బిక్షపతి, రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లైశెట్టి రాజు, కోటేశ్వర్ పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

గవర్నర్ కోటాలో సత్తు మల్లయ్యకు ఎమ్మెల్సీ..?

కరీంనగర్లో స్పష్టమైన నాయకత్వంపై దృష్టి..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు
అధిష్టానం పరిశీలనలో ముందు వరసలో మల్లయ్య



చొప్పదండి,ప్రభాతవార్త: అంకిత భావం కలిగిన రాజకీయ నాయకుడిగా పార్టీ నిర్మాణాలను బలోపేతం చేయడం, స్థానిక నాయకత్వాన్ని సాధికార పరచడం, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం నిరంతర కృషి చేస్తున్న కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య పేరును శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) గా గవర్నర్ కోటాలో ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మొదటినుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి కుడి భుజంగా ఉంటూ ఆయన ప్రస్థానంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్న సత్తు మల్లయ్యకు ఎమ్మెల్సీ ని ఇచ్చేందుకు అధిష్టానం ప్రధాన దృష్టిని నిలిపినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తు మల్లయ్య పిహెచ్ డి చేసి ఉన్నత విద్యావంతులుగా, మంచి రాజకీయ పరిజ్ఞానం పొందారు. రాజకీయ జీవితాన్ని 2015 లో ప్రారంభించారు. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీలో తెలుగు యువత కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ అనేక యువజన కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. 2016లో కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీగా, తదనంతరం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేస్తూ వ్యూహాత్మక ప్రణాళికలను పర్యవేక్షించారు. రాష్ట్రస్థాయిలో డిజిటల్, సోషల్ మీడియా కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ పటిష్టతను, సమాచార వ్యవస్థను మెరుగుపరిచారు. 2017లో కాంగ్రెస్ లోకి మారిన మల్లయ్య రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా వ్యవహరించి రాష్ట్రంలో కాంగ్రెస్ యూనిటీ కోసం డిజిటల్ ప్రచారాలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్ ను నిర్వహించారు. ఆన్లైన్ ఓటర్ భాగస్వామ్యం, అవగాహన కార్యక్రమాలు, పార్టీ అభివృద్ధి కోసం వ్యూహాలను రూపొందించారు. 2021 నుంచి 2024 వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా విస్తృత సేవలు అందించారు. ఆ సమయంలో ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ, ఆదిలాబాద్ పార్లమెంటరీ ఇంచార్జిగా వ్యవహరించారు. ఖానాపూర్, ఆసిఫాబాద్, సిర్పూర్, మాధోల్, నిర్మల్, ఆదిలాబాద్, బోత్ తో పాటు అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ప్రచార వ్యూహాలకు నాయకత్వం వహించారు. పార్టీలోకి పలువురిని చేర్పించడంలో, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిఫారసు చేసిన వారి విజయంలో కీలక పాత్ర పోషించారు. వ్యూహాత్మక నాయకత్వం, క్షేత్రస్థాయిలో సమీకరణ, డిజిటల్ మీడియా వ్యూహం, సాంస్కృతిక, విద్యా నాయకత్వం, ఎన్నికల విజయాలు ఇలాంటి వాటిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉనికిని బలోపేతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. 2023 ఎన్నికల్లో ఆదివాసీ నాయకుడు యెద్మా బొజ్జు ను గుర్తించి ఖానాపూర్ అసెంబ్లీకి సిఫారసు చేసి టికెట్ ఇప్పించి ఆ ఎన్నికల్లో గెలిపించడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి ముందు వరసలో నిలిచారు. ఆసిఫాబాద్, సిర్పూర్, ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థుల గెలుపులో చురుకైన పాత్ర పోషించడం కాకుండా, పలు పార్టీల నుండి ప్రముఖులను చేర్పించడంలో క్రియాశీలక పాత్రను పోషించారు. 2024 ఎన్నికల్లో ఆ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్ల పెరుగుదల వృత్తిని అత్యధిక శాతం సాధించడంలో సత్తు మల్లయ్య పాత్ర కీలకంగా నిలిచింది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ సంస్థ గత ఉనికిని బలోపేతం చేయడానికి కీలక నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే ప్రక్రియను మల్లయ్య సమర్థవంతంగా సమన్వయం చేశాడు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా వ్యవహరిస్తూ జిల్లాలో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏకతాటిపై ముందుకు తీసుకువెళ్లేందుకు తన వంతు పాత్రను పోషిస్తూ పార్టీ సంస్థాగతంగా బలపడేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జీలు, సీనియర్ నాయకులను, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. మరో ప్రక్క తెలుగుదేశం పార్టీలో రేవంత్ రెడ్డి వెన్నంటి ఉండి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ముందుకు సాగుతున్న సత్తు మల్లయ్య పేరును ప్రధానంగా కాంగ్రెస్ అధిష్టానం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేయనున్నట్లు విస్తృత ప్రచారం కొనసాగుతుంది.



సామాన్య ప్రజలకు అన్ని రకాల సేవలందిస్తాం: మైత్రి ఎండి జక్కని తిరుపతి

చొప్పదండి,ప్రభాతవార్త: జిల్లాలో నిస్వార్థంగా సామాన్య ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన వైద్య సేవలను మైత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అందించేందుకు అందుబాటులో కి తీసుకువచ్చామని మైత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి జక్కని తిరుపతి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి బిజెపి మూడవ కౌన్సిలర్లు చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, 8వ వార్డ్ కౌన్సిలర్ రాజన్నల రాజు, 13వ వార్డ్ కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ లు ప్రముఖ వైద్యులు ఎండి చక్కని తిరుపతిని ఘనంగా సన్మానించి సత్కరించారు. సామాన్య, నిరుపేద ప్రజలకు సేవలు అందించే ఉద్దేశంతో మైత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నేపథ్యంలో చొప్పదండి ప్రజల పక్షాన ఎండి జక్కని తిరుపతి సన్మానించడం జరిగిందని బిజెపి కౌన్సిలర్ లు పేర్కొన్నారు ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సామాన్య ప్రజలు వైద్య సేవలు అందుకునే విధంగా మైత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



మల్యాల, ప్రభాతవార్త: కరీంనగర్ జగిత్యాల ప్రధానార్గంలోని కొండగట్టు దిగువ స్టేజి బస్సు షెల్టర్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని వృద్ధు డు మృతదేహం లభించింది, పోలీసులు, స్థానిక తెలిపిన వివరాల మేరకు, ముత్యంపేట గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది పనులను నిర్వహి స్తుండగా, సుమారు 65 నుండి 70 ఏళ్ల వయసు గల వృద్ధుడు మృత దేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందిం చారు, మృతునికి సంబంధించిన వివరాలు తెలియలేదు, కాగా, మృతుడు గత కొంతకాలంగా కొండగట్టు దిగువ ప్రాంతంలో భిక్షాటన చేసుకొని బస్సు షెల్టర్ లోనే నిద్రించేవాడని స్థానికుల ద్వారా తెలిసింది, పోలీసులు మృత దేహాన్ని జగిత్యాల మార్చురీ కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, మృతుడికి సంబంధించిన వివరాలకు తెలిసినవారు వెంటనే సమాచారం అందిచాలని మల్యాల ఎస్ఐ సందీప్ కోరారు,



ఈనెల 11న
కోటా స్కాలర్షిప్ టెస్ట్...

100 శాతం స్కాలర్షిప్ ఉచితం
పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభాపరీక్ష
మెరిట్ విద్యార్థులు వినియోగించుకోవాలి
కోట విద్యాసంస్థల చైర్మన్ డి అంజిరెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రతి చదువుతున్న మెరిట్ విద్యార్థుల తో పాటు, ప్రతి విద్యార్థికి కోట ఇంటర్మీడియట్ విద్యా సంస్థల నేతృత్వంలో ప్రతిపాటవ పరీక్ష కోట 2026, 27 విద్యా సంవత్సరానికి గాను 100 శాతం స్కాలర్షిప్ టెస్టును ఈ నెల 11న కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ లో నిర్వహిస్తున్నట్లు కోట విద్యాసంస్థల చైర్మన్ డి అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి పాఠశాలల్లో స్కాలర్షిప్ టెస్ట్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల డి అంజిరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యలో మెరుగైన విద్యతోపాటు అవకాశాలను కల్పించేందుకు రాయితీతో కూడిన 100 శాతం స్కాలర్షిప్ ను మెరిట్ విద్యార్థులకు అందించేందుకు నిర్వహిస్తున్న ఈ పరీక్షను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. పరీక్ష మీద లో వారు ఇప్పటివరకు చదివిన తరగతులకు సంబంధించిన సిలబస్ ఆధారంగా ప్రశ్నాపత్రాన్ని ఏర్పాటు చేశామని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకునేలా వారి తల్లిదండ్రులు ముందుకు వచ్చి పరీక్షను రాయించి లబ్ధి పొందాలని అంజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్, ఉపన్యాసకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెండింగ్ లో ఉన్న డీఎను చెల్లించాలి

మల్యాల ,ప్రభాతవార్త: రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన డి ఏ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మల్యాల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు, సోమవారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై తీర్మానం చేశారు, పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న డిఏ తో పాటు పిఆర్సిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు, సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు బోయినపల్లి సుభాష్ రావు, ప్రధాన కార్యదర్శి గాలిపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శి భూక్య మంగీలాల్, కోశాధికారి నర్సింగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, మల్లయ్య, మహమ్మద్ పాల్గొన్నారు,



మద్దుట్లకు ఆర్టీసీ బస్సును నడపండి

మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని జగిత్యాల డిపో నుండి కనీసం ఉదయం సాయంత్రం వేళ ఆర్టీసీ బస్సులు నడపాలని గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి సోమవారం జగిత్యాల ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు, గ్రామానికి బస్సు లేక విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ,కూలీలు, రైతులు వివిధ పనుల రీత్యా మండల కేంద్రం మల్యాలకు, జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అనేక అవస్థలు పడుతున్నారని గ్రామానికి ఆర్టిసి బస్సు నడపాలని ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ రాజు తో పాటు పలువురు జగిత్యాల లోని ఆర్టీసీ డిపో అధికారులకు కలిసి విన్నవించారు,

చొప్పదండి ఎస్ఐగా రాజ్ కుమార్



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి ఎస్ఐగా ఎన్ రాజ్ కుమార్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. చొప్పదండి ఎస్సైగా విధులు నిర్వహించిన నరేష్ రెడ్డి బదిలీ కావడంతో వారి స్థానంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించిన రాజ్ కుమార్ చొప్పదండి ఎస్ హిచ్ఓ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో బోయిన్ పల్లి మండల ఎస్సైగా రాజ్ కుమార్ విధులు నిర్వహించారు.

బాధిత కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే భరోసా



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు కు చెందిన బుర్ర నరేష్ అనే వ్యక్తి ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తెలుసుకున్న కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా,బాధిత కుటుంబానికి రూ,20 వేలను అందజేశారు, కాగా తండ్రిని కోల్పోయిన ముగ్గురు ఆడపిల్లల చదువుకు తగిన ఏర్పాట్లు చేసి కుటుంబానికి అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, సర్వపూర్ సర్పంచ్ హనుమంతు, సంత ప్రకాష్ రెడ్డి, కోల రాజేశం పాల్గొన్నారు

దసరా, సద్దుల బతుకమ్మకు ముస్తాబవుతున్న భీమేశ్వరాలయం

వేములవాడ ప్రభాతవార్త

:దసరా,సద్దుల బతుకమ్మ సంబురాలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ముస్తాబవుతోంది. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలు, సీరియల్ సెట్లు, హైమాస్ట్ ఫోకస్ లైట్లతో అలంకరిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ప్రతిష్ఠ కోసం ప్రత్యేక పూజా మండపాన్ని సిద్ధం చేస్తున్నారు. భీమేశ్వర సదన్ వద్ద మహిళలు బతుకమ్మ, కోలాటం, దాండియా ఆడేందుకు వీలుగా విశాలమైన పార్కింగ్ ప్రదేశాన్ని సైతం సిద్ధం చేస్తున్నారు. బతుకమ్మ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఈఈ రాజేష్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను



పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

జర్నలిస్టుల కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తాం: ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రభాతవార్త:

నాంపల్లి పరిధిలోని జర్నలిస్టుల కాలనీకి తాగునీరు, విద్యుత్, వీధిదీపాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సుమారు 60 మంది జర్నలిస్టులకు పట్టాలు మంజూరైన నేపథ్యంలో కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఆది శ్రీనివాస్ భూమిపూజ చేశారు. మూడు బోర్లతో పాటు మోటార్లు, త్రీఫేజ్ విద్యుత్, స్ట్రీట్ లైట్ల సదుపాయాలను త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు. కాలనీలో పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవం నిర్వహించాలని సూచించారు.జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్న ఆది శ్రీనివాస్, కాలనీ సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులంతా కలిసి ఒక అసోసియేషన్‌గా



ఏర్పడాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అధికారులు, హౌసింగ్ సొసైటీ, జర్నలిస్ట్ లు కొక్కుల శ్రీనివాస్, రేగుల దేవేందర్, బాబు యాదవ్, దాసరి దేవేందర్, గాజుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

బోయినపల్లి పోచమ్మ ఆలయంలో ఆగంత కుల ఆగడాలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలోని పోచమ్మలయంలో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి చేసిన వికృత చేష్టలతో ఆలయ ప్రాంగణం చిందరవందరగా మారింది. ఆదివారం ఉదయం పూజారులు వచ్చి చూసేసరికి ఆలయ తలుపులు తెరిచి ఉన్నాయి అమ్మవారి గాజులు పగలగొట్టి ఉన్నాయి . అమ్మవారి వస్త్రం ఆలయ గడప ప్రాంతంలో ఉంది. పాదుకలు తీసి చిన్నాభిన్నం చేశారు.. ఆగంతకుల బీభత్సంపై స్థానికులు ఎస్సై రమాకాంత్ దృష్టికి తీసుకువెళ్లారు. పోచమ్మ ఆలయంలో ఇలా వికృత చేష్టలు చేయడం పట్ల బోయిన్పల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బతుకమ్మ పండుగ నేపథ్యంలో గ్రామాలలో దృష్టి కలించి రోడ్లు, శుభ్రపరచాలి

వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచాలి

సి పి ఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామంలో సందర్భంగా సిపిఎం పార్టీ షష్ఠాన గ్రామపంచాయతీ పాలకవర్గాలకు, జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.మరో ఐదు రోజుల్లో సద్దుల బతుకమ్మ, పెద్ద బతుకమ్మ, అలాగే దసరా పండుగ వస్తున్న తరుణంలో గ్రామాల్లో సంవత్సరాల తరబడి రోడ్లను శుభ్రపరిచే పరిస్థితి ఎక్కడ కనబడడం లేదు, అలాగే వీధిలైట్ల వ్యవస్థ కూడా అంతంత మాత్రమే ఉన్నది కాబట్టి పండుగ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత గౌరవ సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గాలు గ్రామాల మీద దృష్టి పెట్టి రోడ్లు శుభ్రపరచాలని, వీధిలైట్ల వ్యవస్థ మెరుగుపరచాలని, అలాగే మురికి కాల్వల వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రజలకు అందుబాటులో తేవాలని,ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి కి,



గౌరవ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తూ గ్రామాల పాలకవర్గాలకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజల పక్షాన సిపిఎం పార్టీ తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు గోల్కొండ దేవయ్య, రామంచ ప్రభాకర్, పర్లపెల్లి అంజయ్య , అత్తెన నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

విన్నర్స్ పబ్లికేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ కంటెస్టెంట్ అభ్యర్థి ప్రసన్న

హరికృష్ణ ను కలిసిన బి ఆర్ ఎస్ నేత కొంకటి శేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నేత కొంకటి శేఖర్ సోమవారం హైదరాబాదులో విన్నర్స్ పబ్లికేషన్ చైర్మన్ ప్రసన్న హరికృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నిరంతరం సామాజిక దృష్టితో అనేక విద్య విషయాలను తెలియజేస్తూ నిరుద్యోగులకు గొప్ప ఆశాదీపంగా నిలుస్తున్న ప్రసన్న హరికృష్ణ ని రాజకీయాలలోకి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. భవిష్యత్తులో గొప్ప ప్రజా ప్రతినిధి



ప్రసన్న హరికృష్ణ అవుతారని కొంకటి శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ



స్వామివారిని దర్శించుకున్న 20 వేల మంది భక్తులు

.వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం భీమన్న ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వాటర్ షవర్ల కింద భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి క్యూ లైన్ ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకుని సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు.భక్తుల రద్దీ నేపథ్యంలో దేవస్థానం అధికారులు క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు, కోడె మొక్కులు, టికెట్ కౌంటర్లు, చెక్‌పోస్టులను స్వయంగా పర్యవేక్షి ంచారు.వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బందికి సూచించారు. దాదాపు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.



జర్నలిస్టుల కాలనీలో పక్షపాతం వద్దు: లాయక్ పాషా

వేములవాడ ప్రభాతవార్త:

జర్నలిస్టుల కాలనీలో నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటన కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (హెచ్143) ప్రెస్ క్లబ్ సభ్యులు దూరంగా ఉన్నారు. సమావేశ వేదిక వద్ద ఏకపక్షంగా ప్లెక్సీలు ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వారు కార్యక్రమానికి హాజరుకాలేదు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (హెచ్143) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ జర్నలిస్టులందరినీ ప్రజాప్రతినిధులు సమానంగా చూడాలని కోరారు. ఏ ఒక్క సంఘానికో ప్రాధాన్యం ఇచ్చే విధంగా వ్యవహరించకుండా పక్షపాతం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టు కాలనీలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఇళ్ల స్థలాలు పొందని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్లాట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో ఏకపక్ష నిర్ణయాలు, ఏర్పాటుకు అవకాశం ఇవ్వకూడదని వారు స్పష్టం చేశారు.

చందుర్తి సహకార సంఘం సీఈవోగా చిరంజీవి

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) సీఈఓ గా గసికంటి చిరంజీవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఈఓ గా పనిచేసిన గంగారెడ్డి అవినీతి ఆరోపణలతో పాటు. అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానంలో సనుగుల సహకార సంఘంలో సీఈఓ గా పనిచేస్తున్న శ్రీ వర్ధన్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. చందుర్తి సహకార సంఘంలో పనిచేస్తున్న సిబ్బంది చిరంజీవిని బాధ్యతలు చేపట్టాలనిజిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయగా సోమవారం చైర్మన్ గసికంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో చిరంజీవి సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఈఓ చిరంజీవి మాట్లాడుతూ సహకార సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నూతన సీఈవో గంగారెడ్డికి సిబ్బంది స్వాగతం పలికారు,



బేగంపేట గ్రామ సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో ఎంపీడీవో కు సర్పంచ్ మంథని చంటి వినతి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మంథని చంటి సోమవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో బద్రి శైలజారాణికి వినతిపత్రం సమర్పించారు.బేగంపేట గ్రామంలోని అమరవీరుల స్తూపం సమీపంలో వర్షాకాలంలో గుట్టపై నుంచి వచ్చే వర్షపు నీరు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, సమీపంలోని ఇళ్లలోకి చేరుతోందని తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ముంపు ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో గృహాలు దెబ్బతిని



నేలమట్టమయ్యే పరిస్థితి నెలకొంటోందని సర్పంచ్ తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టాలని ఎంపీడీవోను కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించాలి

36!! వాటా కార్మికులకు చెల్లించాలి

అభివృద్ధి పేరిట కోతలు లేకుండా ఇవ్వాలి

ఆర్ జి త్రీ అన్ని గనుల్లో టీబీజీకేస్ శ్రేణుల వినతి పత్రాలు అందజేత

రామగిరి ప్రభాతవార్త

కార్మికుని చెమటతో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని అనారోగ్య సమస్యలను తెచ్చుకొని ప్రమాదాల సుడిగుండంలో పనిచేస్తూ బొగ్గును వెలికితీస్తూ కార్మికులు కంపెనీకి లాభాలను తీసుకువస్తున్నారని యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీకి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి 36 శాతం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్ జి త్రీ,ఏపీఏ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల వద్ద మేనేజర్లకు ఇతర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఓసిపి వన్ ఫిట్ సెక్రటరీ గీటుకు శ్రీనివాస్, ఓసిపి టు బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ చిప్ప సురేష్ , సిహెచ్పి పిట్ సెక్రటరీ బుద్దే ఉదయ్,ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు పూసాలశేఖర్, గొరై క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, ఎస్ అండ్ పి సి పిట్ సెక్రెటరీ దేవరకొండ తిరుపతి ఓసిపి వన్ బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ జాయింట్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి, దాసరి మల్లేష్, బోట్ల శివశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా డివిజన్ పిట్ కమిటీ కమిటీ నాయకులు ఇతర కార్మికులతో కలిసి నాయకులు ఆయా గనుల మేనేజర్లకు హెచ్ఓడీలకు ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ వెళ్లి వినతి పత్రాలు అందజేశారు.అభివృద్ధి నిధుల పేరిట కోతలు ఈ సందర్భంగా నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ..2,222 కోట్లు లాభాలు గడించగా 32!! శాతం లాభాలను కార్మికులకు చెల్లించారు.టీబీజీకేఎస్ హయాంలో సంస్థ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులను పక్కన పెట్టలేదన్నారు.ఏఐటియుసిఐ ఎన్ టి యు సి ప్రాతినిధ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం సింగరేణి ..4,701.3 కోట్లు లాభాలు ఆర్జించగా లాభాల వాటా 33 శాతం అని ప్రకటించిసంస్థ అభివృద్ధి పేరిట ..2,289 కోట్లు ప్రక్కన పెడుతున్నామనికార్మికులకు మాత్రం 2412 కోట్లు మాత్రమేలాభాల వాటా పంపిణీ చేశారు ఇది 16.9!! శాతం మాత్రమే అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం కూడా సింగరేణి ..6,394 కోట్లు లాభాలు వచ్చాయని తెలుపుతూ సంస్థ అభివృద్ధి పేరిట ప్రక్కన పెట్టిన డబ్బులు ..4,034 కోట్లు పొగా మిగిలిన డబ్బులలోకార్మికులకు పంచినవి కేవలం 2360 కోట్లు మాత్రమేనని ఇదిలాభాల వాటా ప్రకారం 12.5,!! మాత్రమే అని దీనివల్ల



కార్మికులు ఆర్థికంగా తీవ్ర నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏమాత్రం పట్టింపు లేకుండా కనీసం నిలదీయకుండా ఉండడంతో కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. 2023-24 మరియు 2024-25 సంవత్సరాల్లో కలిపి ..6,323 కోట్లు సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టడం జరిగింది. అట్టి నిధులతో ఎలాంటి అభివృద్ధి చేశారో కంపెనీ కోసం కొత్త వాహనాలను సమకూర్చారో వెల్లడించాలన్నారు.అదే విధంగా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం హయాంలో సంస్థ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు పక్కన పెట్టలేదనే అంశాన్ని కూడా కార్మికులు గమనించాలనీ,ఈ గణాంకాలను కార్మిక లోకం పరిశీలించి, సంస్థ భవిష్యత్తు మరియు కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా వాస్తవాలను గమనించాలని వివరిస్తూ వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి అట్టి లాభాలలో 36!! వాటా ఏలాంటి కోతలు లేకుండా కార్మికులకు దసరాకు వారం పది రోజుల ముందే పంపిణీ చేయాలని వినతి పత్రం ద్వారా అధికారులను కోరారు. ఆలస్యం జరిగిన పక్షంలో కార్మికుల అందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ టీబీజీకేఎస్ నాయకులు ఇచ్చిన వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెంట్రల్ జాయింట్ సెక్రటరీలు సుద్దాల తిరుపతి, కూతాటి వెంకటయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, రవీందర్, చుక్కల కుమార్, బండి బాబురావు ,మల్లేష్ సత్యనారాయణ, నరసయ్య, రవి ఏ ఎల్ పి నాయకులు మహేష్, వేదవ్యాస్ ,కిరణ్, సదన్ శ్రీనివాస్ ,ఆనంద్ ,మధు పటేల్ ,సందీప్ ,చిరంజీవి రాజేష్ ,వెంకటేష్ ,వెంకి ఓసిపి టు నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపర్తి తిరుపతి ,మోసం రమేష్ , కుమ్మరి కుంట వెంకటేశం, లింగం గట్టయ్య, పాపేశ్వరరావు ,నగునూరి శ్రీధర్ గౌడ్ ,అంకం రాయమల్లు నలివేణి సదానందం, శశి కుమార్ బీరం సంజీవ్, పేరల తిరుపతిరావు, పిడుగు సురేష్ ,గాండ్ల సతీష్ కుమార్ ,గూడ సంతోష్ కుమార్ ,కామ రాయమల్లు మోహన్, చిప్ప సదన్ రాజన్న ,సేగం శ్యామ్ ,మోరే శ్రీను ,బాపు సిహెచ్ పి నాయకులు పిడుగురాళ్ల చంద్రయ్య, బిల్లా రవీందర్, రవీందర్ రెడ్డి ,చిప్పరాజు, స్వామి, పూర్ణచందర్, రాజ్ కుమార్, ఎస్ ఎన్ పి సి నాయకులు పొన్నం సదయ్య, కొత్తపల్లి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో వన్యప్రాణి వారోత్సవాలు

విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:

వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మంథని రేంజ్ సిబ్బంది ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత ప్రాముఖ్యతను అటవీ శాఖ అధికారులు విద్యార్థులకు వివరించారు. ప్రకృతి వనరుల పరిరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థుల్లో వన్యప్రాణుల సంరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.వన్యప్రాణులు, అడవులు, పర్యావరణాన్ని కాపాడటంలో యువత కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ



పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పట్ల బాధ్యతాయుతమైన భావన పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఎం. వినయ్ నాయక్, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోశయ్య, డివ్యూటీ రేంజ్ ఆఫీసర్ పి. దేవదాస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మంగీలాల్, రవి, షా ఖాన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





అక్రమ పశువుల రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పోలీస్‌స్టేషన్ పరిధిలోని భట్టుపల్లి రోడ్డుపై సోమవారం తెల్లవారుజామున పోలీసులు పెట్రోల్ వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా డీసీఎం వ్యాన్‌ను పట్టుకున్నారు. భూపాలపల్లి నుంచి మంథని వైపు వెళ్తున్న టీఎస్12 యూడీ 4009 వాహనాన్ని తనిఖీ చేయగా, 22 ఆవులు, 9 ఎద్దులు కలిపి మొత్తం 31 పశువులను ఇరుకుగా, మేత, నీరు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు.పశువుల రవాణాకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో ..మహమ్మద్ సద్దాం (సిద్దిపేట), మహమ్మద్ రిజ్వాన్ (కరీంనగర్)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీసీఎం, పశువులను స్వాధీనం చేసుకుని భట్టుపల్లిలోని కపిల గోశాలకు పశువులను తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ తెలిపారు.

యాదవుల ఐక్యతతో సంఘాన్ని మరింత పటిష్టం చేయాలి

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధవేణి రాజేందర్ యాదవ్

ముత్తారం మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త:



యాదవుల ఐక్యతతో సంఘాన్ని మరింత పటిష్టం చేస్తూ హక్కుల కోసం సమష్టిగా కృషి చేయాలని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధవేణి రాజేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో జరిగిన యాదవ మహాసభ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెల్కల జితేందర్ యాదవ్ మండల అధ్యక్షుడిగా, నూనేటి కృష్ణ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఏడుమేకల కిరణ్ యాదవ్ యువజన అధ్యక్షుడిగా, మర్రి కుమారస్వామి యాదవ్ యువజన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేందర్ యాదవ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి యాదవ సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతను సంఘ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ అభివృద్ధి, హక్కుల సాధన కోసం నాయకత్వం యువతతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలో యాదవ మహాసభను మరింత విస్తృతంగా బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెగడ రమేష్ యాదవ్, నరసింహ యాదవ్, పర్వ బక్కయ్య యాదవ్, ఉడుత పర్వతాలు యాదవ్, కాసు తిరుపతి యాదవ్, మ్యారేదుగొండ రాజయ్య యాదవ్, బక్కతట్ల కుమార్ యాదవ్, కొదారి మల్లేష్ యాదవ్‌తో పాటు మండల యాదవ సంఘం నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాక గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డిఘనంగా కాక 97వ జయంతి వేడుకలు

వెల్గటూర్, ప్రభాత వార్త:

పేదల పక్షపాతి, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాక) సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్గటూర్ మండల కేంద్రంలో గడ్డం వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పిలుపు మేరకు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఎండీ రజియా బషీర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ, గడ్డం వెంకటస్వామి ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన రెండుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి రాష్ట్ర కార్మిక మరియు పౌర సరఫరాల శాఖ మంత్రిగా, ఏడుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేశారని తెలిపారు.అలాగే ఇందిరాగాంధీ ప్రభుత్వంలో సహై మరియు పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా, పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో జౌళి మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా, అనంతరం టెక్స్టైల్స్ మరియు కార్మిక శాఖల మంత్రిగా బాధ్యతలు



నిర్వర్తించారని గుర్తుచేశారు.సింగరేణి బొగ్గుగని కార్మికుల హక్కుల కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా కాక పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు ఆయన అండగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండెల ఉదయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుద్దె రవి, జూపాక ప్రవీణ్, దావుల శశి, రామిల్ల లక్ష్మ ణ్, బొప్ప తిరుపతి, గోపతి నరేష్, గుమ్ముల అజయ్, వెలగందుల సంతోష్, బరుపటి జనార్ధన్, రాపాక రాయకోటయ్య, మన్నె జితేందర్, పాకాల నరేష్, రత్నాకర్, గుమ్ముల వెంకటేష్, బరుపటి మహేష్, కొత్త రవి, నలమళ్ల సురేష్, కంటెం ప్రవీణ్, కంటెం మధు, కంటెం రాజు, అల్లం సంతోష్, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధ్యానంతో మానసిక ప్రశాంతత

ధర్మపురి, ప్రభాతవార్త:

నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత పొందేందుకు ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ లక్ష్మీ నారాయణ శాస్త్రి అన్నారు. ధర్మపురి పట్టణంలో సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ధ్యాన సాధన వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ధ్యానం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడంతో పాటు ఏకాగ్రత, ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రోటరీ క్లబ్ చార్టర్డ్ అధ్యక్షుడు మంచాల కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనపట్ల దినేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, హార్ట్‌ఫుల్‌నెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాకా వెంకటస్వామి సేవలు స్ఫూర్తిదాయకం

పెగడపల్లి, ప్రభాతవార్త

కాకా వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, ఎలగొండ కృష్ణ హరి, తడగొండ రాజు, వెల్మ



బలరాంరెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, చాట్ల ప్రశాంత్, దీకొండ మహేందర్, పాలక మండలి సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం పోరాటం కొనసాగిస్తాం

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం పెగడపల్లి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు గంగాధరి మహేష్, సర్వ సతీష్ సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు.నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా ఎంపీడీవో ఈ. ప్రేమ్‌సాగర్, గౌరవ సలహాదారుగా ఎంఈవో ఎం. సులోచన, అధ్యక్షుడిగా చాట్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా జె. శ్రీనివాస్, కోశాధికారిగా పి. శ్రీధర్, మహిళా అధ్యక్షురాలిగా టి. జమున ఎన్నికయ్యారు.మహిళా ఉపాధ్యక్షులుగా కె. శ్రీవాణి, బి. శిరీష, పి. సమత, సహ అధ్యక్షులుగా పి. అశ్విని, ఎం. శ్రీనివాస్, శ్రీనివాస్, వేణు, జి. దేవయ్య, ఉపాధ్యక్షులుగా యు. మధు, టి. మునీందర్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఆర్. కిరణ్‌బాబు, ఎం. ప్రవీణ్, నిర్వహణ కార్యదర్శులుగా డి. తిరుపతి, చ. స్వప్న ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ఎస్. మయూరి, జహారా బేగం, ఎన్. నరేందర్‌రావు, బి. పద్మ, నరేష్, జిల్లా మండలి సభ్యులుగా స్వాతి, ఎ. పద్మ, టి. నిఖిల్‌రెడ్డి, డి. వరలక్షి ్మ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ఉద్యోగులకు, ఎన్నికల పరిశీలకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న లయన్స్ క్లబ్

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



నిరుపేదలకు ఉచిత నేత్ర వైద్య సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని డాక్టర్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదలకు చూపునివ్వడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. గ్రామీణ ప్రజల ముంగిటకు నేత్ర వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమన్నారు. శిబిరానికి శ్రీరాములపల్లితో పాటు రాఘవపట్నం, బి.బి.రాజుపల్లి, మల్లన్నపేట తదితర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. వైద్య పరీక్షల అనంతరం 32 మందిని కంటి శస్త్రచికిత్స ల కోసం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.వివిధ గ్రామాల నుండి తరలివచ్చినవారికి స్థానిక సర్పంచ్ శోభన్ గౌడ్ బోజన వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవితా రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శనిగారపు మల్లేశం, నేరెళ్ల గంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు బొల్లె రాజన్న, ఆర్ఐ బాబు రెడ్డి, జీపీఓ రజిత, లయన్స్ క్లబ్ కోశాధికారి సట్ట సురేష్, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీఎస్టీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి బీజేపీ ధర్నా

ఎండపల్లి ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల పర్యటనలో ప్రకటించిన 12 అంశాల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఎండపల్లి మండలం రాజారాంపల్లి వివేకానంద కూడలిలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. అనంతరం జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ 18!!, ఎస్టీ 12!! రిజర్వేషన్లు పెంచాలిఅంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయంప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాల ఏర్పాటుఇంటర్ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.15,000డిగ్రీ పూర్తి చేసిన వారికి రూ.25,000పీజీ పూర్తి చేసిన వారికి రూ.1 లక్ష బహుమతి ఇందిరమ్మ ఇళ్ల కింద ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇంటి స్థలం రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్న బిజెపి నాయకులు.ఈ



కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, బిజే వైఎం జిల్లా జనరల్ సెక్రటరీ పోడూరి పవన్, జిల్లా మీడియా కన్వీనర్ సతీష్, జిల్లా కిసాన్ మోర్చా సెక్రటరీ బుద్దే బాపన్న, ధర్మారం మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి హాజరయ్యారు.ఈ ధర్నాలో మండల ప్రధాన కార్యదర్శులు మంచికట్ల రవి, పొన్నం నరేష్, మేడిపల్లి రాజశేఖర్, ఉపాధ్యక్షులు గోపనవేణి గంగాచలం, వెనేన్క మహేందర్, కట్కూరి వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షులు జక్కుల సాగర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సబ్బు సంతోష్ తదితర మండల, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది

ధర్మపురి, ప్రభాతవార్త: ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 146 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.49.21 లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ



కార్యక్రమాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మేము నాగలక్షి ్మ, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ నిర్ణీత గడువును ఖచ్చితంగా పాటించాలి

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి.. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎసఐఆర్ 2026 ప్రగతిపై అధికారులతో సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి అన్ని రికార్డులను రీకన్సైల్ చేయాలని, నిర్ణీత గడువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అధిగమించకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీలతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ బి. బాల మాయాదేవి మాట్లాడు తూ, జిల్లాలో అధికారులు చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. పండుగ వేళ సిబ్బందికి విధుల్లో ఇబ్బందులు రాకుండా పెండింగ్ నోటీసులు, విచారణల పర్వాన్ని త్వరగా ముగించాలని నిర్దేశించారు. ఎసఓపీ నిబంధన లను తూచా తప్పకుండా పాటించాలని, ఎక్కువ మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపి రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా గుర్తించిన లోపాలను సవరిస్తూ, బీఎలఓల ద్వారా ఇంటింటి సర్వే వేగవంతం చేశామని చెప్పారు. పత్రాలు లేకపోయినా అర్హత ఉన్నవారికి నిబంధనల ప్రకారం సహాయం అందిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే యువత నుంచి ఫారం6 దరఖాస్తులను స్వీకరిస్తూ జాబితాలో పేర్లు చేర్చుతున్నామని, మున్సిపల్ సిబ్బందిని కూడా క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. ఈ సమా వేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్‌తో పాటు వివిధ శాఖల తహసీ ల్దార్లు, బీఎలఓలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయితీ అధికారి ఆధేశాలు బేఖాతరు... అడ్డదారిలో రిజిస్ట్రేషన్

స్పాట్‌కు వచ్చి నిజానిర్ధారణ చేసి.. మరో రిజిస్ట్రేషన్‌ను ఆపిన సబ్ రిజిస్ట్రార్..



హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త: మండలంలో అదో పెద్ద మేజర్ గ్రామపంచాయితీ.. పంచాయితీ పరిధిలో సర్పంచ్, కార్యదర్శి ఎవరి అనుమతులు లేకుండానే పలువురు భూఅక్రమణదారులు.. పంచాయితీ నిర్మాణం చేసిన సీసి రోడ్లను ఆనుకుని.. కనీసం 5ఫీట్ల రోడ్డు వదలకుండా ప్లాట్‌లుగా విభజించి హద్దులు పాతి, ఎలాంటి అనుమతులు లేకుండానే శ్రీకారం చుట్టడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గత నెల రోజుల క్రితం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, జిల్లా పంచాయితీ అధికారి (డిఎల్‌బివో) రవీందర్, గ్రామ కార్యదర్శి రియలేస్టేట్ హద్దులను పీకివేసి గ్రామపంచాయితీలో పడవేసారు. భూమి స్పాట్ వద్దకు కొలతలు వేసి బాధ్యులకు షోకాజ్ నోటీసులు అందజేసారు. అధికారుల ఆధేశాలను బేఖాతరు చేస్తూ.. సర్వే నెంబర్ 967/ఎలో 14గుంటల ల్యాండ్‌ను 8 ప్లాట్లుగా చేసి ఎలాంటి నాలా కన్వర్షన్ చేయకుండానే పంచాయితీకి ఎలాంటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించకుండానే వారం రోజుల క్రితమే అడ్డదారిలో ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగా, సోమవారం మరో ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేస్తున్న తరుణంలో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ అధికారులు అనుమానం వచ్చి చెల్పూర్ గ్రామానికి భూమి ఉన్న స్పాట్‌కు వెళ్లి నిజానిర్ధారణ చేసి రిజిస్ట్రేషన్ ఆపిన సంఘటన సర్వత్ర చర్చానీయంశమైంది. చెల్పూర్ గ్రామపంచాయితీ పాలకవర్గానికి, పంచాయితీ కార్యదర్శికిగానీ, పంచాయితీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో సీసీ రోడ్డుకు ఇరువైపుల 5ఫీట్లు జరగకుండానే రిజిస్ట్రేషన్ అడ్డదారిలో చేసుకున్న సంఘటన చెల్పూర్ గ్రామపంచాయితీ పాలకవర్గాన్ని ఆలోచనలో పడేసింది. 1694 గజాలకు సుమారు 4 లేదా 5 లక్షల నాలా కన్వర్షన్ ఫీజు చెల్లించవల్సి ఉండగా, ఈ 967/ఎ సర్వేనెంబర్ గల భూమి ఆర్టిసి బస్టాండ్‌కు 200ఫీట్ల దూరంలో ఉండి, చుట్టూ నివాస బిల్టింగ్‌లు, సీసీ రోడ్లు ఉన్న ఈ స్థలానికి హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయం నుండి అగ్రికల్చర్ భూమిగా కాగితాలు సృష్టించుకుని గ్రామపంచాయితీ ఆదాయానికి గండికొట్టిన ఈ సంఘటనపై గ్రామంలో సర్వత్ర చర్చ జరుగుతుంది. పంచాయితీ అధికారులకు తెలిసి జరిగిందా..? తెలియకుండా జరిగిందా..? అన్న అంశంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లలో పంచాయితీ సీసీ రోడ్డు కట్టుకాల్వ సరిహద్దు అన్న పదం పెట్టకుండా ప్లాట్‌ల నెంబర్ లేకుండా విరుద్దమైన రీతిలో ప్లాట్‌ల రిజిస్ట్రేషన్ కొనుగోలుదారులకు చేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో వెల్లడైంది. ఈ అక్రమ అనుమతులు లేని రిజిస్ట్రేషన్ భూమిలో రేపు ఇండ్లు నిర్మించుకునే వారికి గ్రామపంచాయితీ నుండి ఎలాంటి ఇంటి అనుమతులు లభించవని గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి స్పష్టం చేసారు. ఇప్పటికైన గ్రామపంచాయితీ నిబంధనలకు లోబడి 1694 గజాల భూమికి నాలా కన్వర్షన్ ఫీజు చెల్లించి, సీసీ రోడ్డుకు 5ఫీట్ల స్థలాన్ని వదిలిపెడితే రేపటి మురికికాల్వల నిర్మాణం కోసం వారికే ఉపయోగపడుతుందని సర్పంచ్ వెల్లడించారు. హుజురాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు నిజానిర్ధారణ చేసి డాక్యుమెంట్ ఫైల్‌లను పక్కనపడేసినట్లు తెలియవచ్చింది.

పెద్దపల్లిలో 40 పోస్టులకు జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని ఉద్యోగార్థులకు ప్రైవేట్ రంగం లో ఉపాధి అవకాశాలు అందించేం దుకు ఈ నెల 9న జాబ్ మేళా ఏర్పాటు చేస్తు న్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేకే ఎంటర్‌ప్రైజెస్ సంస్థలో భర్తీ చేయాల్సిన 40 పోస్టులకు ఈ ఎంపికలు జరగనున్నట్లు పేర్కొ న్నారు. ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లకు 10 ఖాళీలు, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు లేదా సేల్స్ ఆఫీసర్లకు 30 ఖాళీలు ఉన్నా యని తెలిపారు. సోలార్ విభాగంలోని పోస్టు లకు మెకానికల్, ఎలక్ట్రికల్ నేపథ్యం ఉన్న పురుష అభ్యర్థులను ఎంపిక చేస్తామని, వారికి నెలవారీగా రూ.15,000 వేతనం ఉంటుందని వెల్లడిం చారు. ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10 గంటలకు పెద్దకల్వలలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాల యం మొదటి అంతస్తులోని గది నంబర్ 233కు చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తమ తాజా సీవీ లేదా రెజ్యూమ్, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ జిరాక్స్ ప్రతితో పాటు అనుభవ ధ్రువీకరణ పత్రం ఉంటే దానిని కూడా వెంట తీసుకురావాలని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన మరిన్ని వివరాలను 8985336347, 8121252443 నంబర్ల ద్వారా తెలుసుకోవచ్చని ఎం. రాజశేఖర్ పేర్కొన్నారు.

సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని పూల సాగుపై రైతులు దృష్టి సారించాలి

జూలపల్లి,ప్రభాతవార్త: ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రానున్న పండుగలు,వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని రైతులు తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పూల పంటల వైపు దృష్టి సారించాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన రైతు కుంట రాజిరెడ్డి సాగు చేస్తున్న రెండు ఎకరాల బంతి పూల తోటను సందర్శించి,పంట సాగు విధానం,నీటి వినియోగం,పంట పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు.పండుగలు,రానున్న వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని బంతి సాగు ద్వారా రైతు మంచి ఆదాయం పొందే అవకాశాలను ఆయన వివరించారు.దసరా, దీపావళి,అయ్యప్ప స్వామి పూజలు,సంక్రాంతి తదితర పండుగలతో పాటు రానున్న వివాహాల సీజన్ మే-జూన్ నెలల వరకు కొనసాగనున్న నేపథ్యంలో బంతి,చామంతి,గులాబీ,మల్లె వంటి పూలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉందని తెలిపారు.





తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించిన నాయకుడు గడ్డం వెంకటస్వామి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పేదల అభ్యున్నతి, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించిన మహనీయుడు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం నాడు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకుని ప్రజల కష్టాల నివారణకు కృషి చేసిన మహనీయులు గడ్డం వెంకటస్వామి (కాక) అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన వెంకటస్వామి మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేశారని, కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, సిపిఓ రవీందర్, ఇంటర్మీడియట్ అధికారిణి కల్పన, యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి వచ్చే వినతులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పెండింగ్‌కు తావులేకుండా సత్వరమే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను స్పష్టం చేశారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్వయంగా ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మండలం కనగర్తికి చెందిన బండ్రి అజయ్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ పెట్టుకోగా, తగిన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి అదనపు కలెక్టర్ సిఫారసు చేశారు. పెద్దపల్లి మండలం రాంపల్లికి చెందిన గౌడ ఆశోక్ తన కుమార్తె గౌడ శ్రీవల్లికి నూటికి నూరు శాతం అంగవైకల్యం ఉందని పింఛన్ ఇప్పించాలని కోరగా, నిబంధనలను అనుసరించి పరిశీలన జరపాలని డీఆర్డీఏ అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాము లుతో పాటు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలలో వైద్య సేవలు మెరుగుపరచాలి

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వై. పవిత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త: పీహెచ్‌సీలలో వైద్య సేవలు మెరుగుపరచాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వై. పవిత్ర ఆదేశించారు. పీఓ ఎంహెచ్ఎన్ డా. లక్ష్మీ భవానితో కలిసి కూనారం, శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ఆమె ఆసు పత్రుల్లో అందుతున్న వైద్య సేవలను పరిశీ లించారు. వార్డులు, ఫార్మసీ గదులను తనిఖీ చేసి రోగులకు అవస రమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడంతో పాటు రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పారిశుధ్యం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.



రండి బాబు రండి... మందులిస్తాం!

చీటీలో మందులకు బదులు వేరేవి
ప్రిస్క్రిప్షన్ లేకున్నా అమ్మకాలు
డిస్కౌంట్ పేరుతో మందుల దందా
అడ్డగోలుగా వెలుస్తున్న ఫార్మసీలు
కొరవడిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్ష

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త :

సమాజంలో రోజురోజుకు మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రజలలో అనారోగ్యంతో పాటు కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా, డాక్టర్ దగ్గరికి వెళ్లడం లేదంటే ఫార్మసీకి వెళ్లి మందులు తీసుకుని వాడడం పరిపాటిగా మారింది. సాంప్రదాయ వైద్యాలు, సహజమైన వైద్య పద్ధతులు, ప్రాకృతిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు ఇంగ్లీష్ మందులు (డ్రగ్) వాడడం అలవాటుగా మారింది. మరికొందరైతే అడ్వాన్స్ గా కొనుక్కొని, ఇంట్లో నిల్వ ఉంచుకుంటున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న ఫార్మసీలు మందుల దందాకు తెర లేపుతున్నాయి. చీటీలో మందులకు బదులు వేరేవిప్రజలు అనారోగ్యం బారిన పడగానే, దగ్గరలో ఉండే డాక్టర్ ను కానీ, వారికి నచ్చిన ఆసుపత్రిలో గాని కన్సల్టేషన్ తీసుకుంటారు. తదనంతరం డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్ లోని మందులను అదే ఆసుపత్రికి చెందిన ఫార్మసీలో కొనుక్కుంటారు. కార్పొరేట్ ఫార్మసీలలో మందులపై డిస్కౌంట్ ఇస్తుండడంతో, వినియోగదారులు ఆ మందుల దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఫార్మసిస్టులు డాక్టర్ రాసిన కంపెనీ మందులకు బదులు వేరే కంపెనీకి చెందిన మందులు ఇస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో ఫార్మసీ నిర్వాహకులు ఇచ్చే మందులు, డాక్టర్ రాసిన మందులు ఒకే ఫార్ములాకు చెందిన మందులు అని నమ్మపలుకుతుండడంతో, వారి మాటలు నమ్మి ప్రజలు మందులు విక్రయిస్తున్నారు. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే విక్రయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, షెడ్యూల్ కిందకు వచ్చే ఔషధాలు తదితరాల విక్రయాల్లో నిబంధనలను పాటించడం అవసరం. రోగి అడిగాడనే కారణంతో మందులు ఇవ్వడం, ఒక బ్రాండ్ స్థానంలో మరో బ్రాండ్ ఇవ్వడం, వైద్యుడి సూచనకు భిన్నంగా మందులు మార్చడం వంటి వ్యవహారాలు జరిగితే రోగి ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఈ మందులు వాడటం వల్ల వినియోగదారులకు ఏ సమస్య రానంతవరకు పరిస్థితులు సాధారణంగానే ఉంటాయి. కానీ మందుల వాడటం వల్ల వినియోగదారునికి ఏదైనా కొత్త సమస్య ఎదురైనప్పుడు ఈ బాగోతమంతా బట్టబయలవుతోంది. ప్రిస్క్రిప్షన్ లేకున్నా అమ్మకాలుడాక్టర్ రాసిన మందుల చీటీ (ప్రిస్క్రిప్షన్) ఉంటేనే ఫార్మసీ నిర్వాహకులు మందులు అమ్మాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతున్నారు. ప్రజలు వారి ఆరోగ్య సమస్యను ఫార్మసీలో చెప్పగానే నిర్వాహకులు వెంటనే వారికి ఏదో ఒక మందు అమ్మేస్తున్నారు. ఈ మందులు అమ్మినట్లు రసీదులు కూడా ఉండవు. కొందరు వినియోగదారులైతే సాధారణంగా తరచుగా వచ్చే ఆరోగ్య సమస్యలకు ముందస్తుగానే మందులు కొనుక్కొని ఇంట్లో నిలువ చేసుకుంటున్నారు. ఇలా చేయడం అత్యంత ప్రమాదకరం. డిస్కౌంట్ పేరుతో మందుల దందాఫార్మసీల ముందు నెలకొల్పిన డిస్కౌంట్ బోర్డులతో ప్రజలను ఆకర్షించి మందుల దందాను నడిపిస్తున్నారు. బయట మార్కెట్ ధర కంటే భారీగా తగ్గింపు ఇస్తామంటూ ప్రచారం చేస్తూ మందుల విక్రయాలు సాగిస్తున్నారు. కొన్ని ఫార్మసీలు మందుల గరిష్ట చిల్లర ధరపై 10, 20, 30 శాతం వరకు



తగ్గింపు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. పెద్ద మొత్తంలో మందులు కొనుగోలు చేసే వారికి మరింత డిస్కౌంట్ ఇస్తామంటూ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. వినియోగదారులు ధర తగ్గిందనే ఉద్దేశంతో అదే దుకాణాన్ని ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ డిస్కౌంట్ వెనుక అసలు లెక్క ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజల అవగాహనరాహిత్యంతో పట్టణంలో ఫార్మసీ మందుల వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మందులపై తగ్గింపు ఇవ్వడం మాత్రమే సరిపోదు. తగ్గింపు ఎలా ఇస్తున్నారు? నిబంధనలను పాటిస్తూ విక్రయిస్తున్నారా? సరైన బిల్లు ఇస్తున్నారా? అర్హత కలిగిన ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందులు విక్రయిస్తున్నారా? అన్నదే అసలు ప్రశ్న. ఆరోగ్యంతో ముడిపడిన ఔషధాల విక్రయంలో 'డిస్కౌంట్' కంటే నాణ్యత, భద్రత, పారదర్శకత, చట్టబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకు మందులు అందుతున్నాయనే భావన కలుగుతుందగా, మరోవైపు ఔషధ విక్రయ రంగంలో నిబంధనలకు విరుద్ధమైన వ్యవహారాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అడ్డగోలుగా వెలుస్తున్న ఫార్మసీలువైద్య వ్యాపారానికి కరీంనగర్ పెట్టింది పేరు. పట్టణంలో ఎన్ని ఆసుపత్రులు ఉంటే అంతకు మించి ఫార్మసీలు ఉంటాయి. డాక్టర్ తో గానీ, ఆసుపత్రి తో గానీ సంబంధం లేకుండా కార్పొరేట్ స్థాయిలో మందుల దుకాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. ప్రతీ గల్లీలో కిరాణా షాపుతో సమానంగా ఫార్మసీలు ఉంటున్నాయి. ఫార్మసీ నిర్వహణకు సంబంధిత ఔషధ చట్టాలు, నిబంధనల ప్రకారం లైసెన్సులు, అర్హత కలిగిన ఫార్మసిస్ట్ లు తదితర అవసరాలు ఉంటాయి. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఫార్మసీలు వేగంగా నెలకొల్పి, విస్తరిస్తున్న తీరు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కొరవడిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షఔషధ విక్రయాలపై నియంత్రణకు వ్యవస్థ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు, అకస్మిక తనిఖీలు, రికార్డుల పరిశీలన, ప్రిస్క్రిప్షన్ విక్రయాల తనిఖీ వంటి చర్యలు కీలకం. ఫార్మసీల సంఖ్య పెరుగుతున్న కొద్దీ పర్యవేక్షణ కూడా అదే స్థాయిలో పెరగాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా ఏర్పడుతున్న మెడికల్ షాపుల్లో లైసెన్స్, ఫార్మసిస్ట్ అర్హత, నిల్వ సదుపాయాలు, ఫ్రిజ్ అవసరమైన మందుల నిర్వహణ, కొనుగోలు, విక్రయ రికార్డులు వంటి అంశాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షి ంచాల్సి ఉన్నప్పటికీ, నామమాత్రంగానే తనిఖీలు జరుగుతున్నాయి. ఫార్మసీలపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సాధించకపోతే ప్రజలను మరింత ప్రమాదంలో పడవేసినట్లు అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫార్మసీ వ్యాపారాన్ని నియంత్రిస్తారా? లేదా? ఎదురు చూడాల్సిందే!

కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీతో లాభాలు పొందుతున్న సింగరేణి యాజమాన్యం



రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాంటాక్ట్ కార్మి కులు శ్రమ దోపిడితో లాభాలు పొందుతు, వారికి లాభాలు పంచడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాలు పూర్తిగా నిరక్ష ్య వహిస్తున్నారని, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. సోమవారం ఆర్ జి త్రీ సెంటినరీ కాలనీ జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాగా,ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఏ వెంకన్న హాజరై మాట్లాడుతూ సింగరేణి యజమాన్యం 20252026 సంవత్సరానికి సంబంధించిన లాభాలను ఆరు నెలలు గడిచిపోయినప్పటికి ప్రకటించలేదనీ,ఇప్పటికైనా సింగరేణి యజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను వాస్తవ లాభాలను ప్రకటించాలనీ, సింగరేణి సంస్థలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారనీ సింగరేణిలో 42,000 మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా,అలాగే సుమారు 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని సింగరేణి యజమాన్యానికి లాభాలు కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లించడం ద్వారా లాభాలు వస్తున్నాయనీ, సింగరేణికి వస్తున్న వార్షిక లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ దాగి ఉన్న అతి తక్కువ వేతనాలు ఇవ్వడం మూలంగానే సింగరేణికి లాభాలు వస్తున్నాయనీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2025 2026 ఆర్థిక సంవత్సరంలో వచ్చే లాభాలలో 10 శాతం వాటాను కేటాయించాలని సంవత్సరాలు గడుస్తున్న సీఎం పిఎఫ్ లెక్కలు చిట్టిలు ఇవ్వడంలో సింగరేణి యాజమాన్యం సిఎం పిఎఫ్ బోర్డు పూర్తిగా వైపల్యం చెందిందన్నారు, ఇప్పటికైనా సీఎం పీఎఫ్ లెక్కలతో కూడిన చిట్టీలు వెంటనే పంపిణీ చేయాలని సింగరేణి యజమాన్యాన్ని లాభాలు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డీజీఎం పర్సనల్ సుదర్శన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు పి రాజనర్సు పి, రమేష్, జి.లింగయ్య సంపత్, సారయ్య, వి కుమార్, ఎస్ రజిత ,ఎస్ లక్షి ్మ, రాధా, మల్లేష్, అజయ్, సంతోష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు టిఆర్ఎస్ అధినేత కవితక్క సనుగులలో పర్యటన

చందుర్తి : ప్రభాత వార్త



తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత సోమవారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో పర్యటించనున్నారు. అమరవీరుల సంస్మరణ సభ లో భాగంగా కామ్రేడ్ ఈడుగు శంకరన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఉదయం వేములవాడ లోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ గుంజపడుగు హరి ప్రసాద్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కార్యక్రమం జరిగే స్థలాన్ని సోమవారం పరిశీలించారు. శంకరన్న తనయుడు అడ్వకేట్ ఈడుగు రజనీకాంత్ ను కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ నాగరాజు మాట్లాడుతూ చందుర్తి మండలం సనుగుల గ్రామంలో జరిగే అమరుల యాదిలో కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సిరిసిల్ల యువజన నాయకుడు సయ్యద్ జావిద్, ముస్తాబాద్, వీర్లపల్లి మండలాల ఇన్చార్జులు మార్వాడి దేవరాజు, బండి శ్రీహరి, కోనేటి పరశురాములు, సిద్దు, కరీంనగర్ టౌన్ అధ్యక్షులు రంగరవేణి లక్ష ్మణ్, కు తాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి వెంకటస్వామి 77వ జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

:కరీంనగర్ జిల్లా చిగురుమామీడి మండల కేంద్రం లో మాజీ కేంద్ర మంత్రి గుడిసెల వెంకటస్వామి "కాక " 97వ జయంతి వేడుకలు జి వి ఎస్, ఫౌండేషన్ నిర్వాహకులు మాశం సది కుమార్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ అవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చిటుమల్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ మాట్లాడుతూ కాక వెంకటస్వామి సేవల్ని ప్రజలు మరిచిపోరని, తెలంగాణ సాధన పోరాటం లో అలుపెరగని కృషి చేశారని గుర్తుకు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బి జగదీశ్వర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్, చిగురుమామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని



శివప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిటుమల్ల శ్రీనివాస్, సీపీఐ నాయకులు ముద్రకోల రాజయ్య ,గొగ్రెల పెంపకం సంఘం జిల్లా డైరెక్టర్ ముక్కెర సదానందం, బిజెపి నాయకులు దొంత కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల రమేష్ ,జి పీ,ఎస్ వ్యవస్థాపక సలహాదారుడు కొప్పుల ప్రసాద్ ఆర్గనైజర్ కమిటీ సభ్యులు రావుల ధర్మేంధర్ గ్రామస్థులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గొల్లపల్లి మండలం ఇశ్రారాజుపల్లిలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కు త్రికూట ఆలయ వ్యవస్థాపకులు బాలుసాని లక్ష ్మణస్వామి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల్లి గంగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్



కొండ వెంకటేష్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు సాన కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట వృద్ధులకు సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



అంతర్జాతీయ వయో వృద్ధుల పక్షోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 36 మంది వయో వృద్ధులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి,మహిళా కార్యదర్శులు కరుణ, జలజ,వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కనీస ఆటో ఛార్జీ రూ. 70కి పెంచాలి

కలెక్టర్ కు ప్రజావాణిలో ఆటో డ్రైవర్ల వినతి



జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలో ఆటో కనీస ఛార్జీని రూ.50 నుండి రూ.70 కి పెంచాలని కోరుతూ జగిత్యాల ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చింత సుధీర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు కలెక్టరేట్ కు చేరుకుని వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొంత కాలంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఆటో విడిభాగాల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుత రూ.50 ఛార్జీతో ఆటో నిర్వహణ, కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే ఆర్టీఓకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు.ప్రయాణికులతో గొడవలు లేకుండా ఆటోలు నడుపుకునేందుకు కనీస ఛార్జీని రూ.70 కి సవరించాలని, అలాగే ర్యాపిడో, ఓలా, ఉబెర్ వంటి ఆన్ లైన్ సంస్థలకు కూడా రైడ్ కు కనీసం రూ.70 వచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ను కోరారు.వారి వినతిని సానుకూలంగా పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు.

భవన నిర్మాణ నిధుల మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామ రెడ్డి సమాఖ్య సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంను కలిసి వినతిపత్రం సమర్పించారు. సంఘం అధ్యక్షుడు నరెడ్ల గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి భవన నిర్మాణానికి అవసరమైన నిధులతో పాటు బోర్ మంజూరు చేయాలని కోరారు. వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, త్వరలోనే ప్రొసీడింగ్ అందజేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కోతి కరుణాకర్‌రెడ్డి, కోశాధికారి దారం అంజిరెడ్డి, ప్రధాన సలహాదారు గట్ల మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఊకంటి రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు కాసర్ల వేణురెడ్డి, సంకిటి నరేష్‌రెడ్డి, సంఘ సభ్యుడు గట్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొల్వాయిలో ఘనంగా శ్రీరామ కలశ శోభాయాత్ర

మంగళహారతులతో నీరాజనాలు పట్టిన భక్తులు

సర్పంచ్ రంగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు..

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని స్వయంభూ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కటికిక్షేత్రంలో పవిత్ర "శ్రీరామ కలశం" శోభాయాత్ర అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ ఘనంగా పూర్తయింది. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళాశాసనములతో గ్రామానికి వేంచేసిన శ్రీరామ కలశాన్ని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 7:00 గంటలకు స్వయంభూ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గ్రామ వీధుల గుండా అత్యంత కోలాహలంగా సాగింది. ఈ పవిత్ర సందర్భంలో గ్రామ మహిళామణులు వాడవాడలా కలశానికి నీరాజనాలు పడుతూ మంగళహారతులతో సాదర స్వాగతం పలికారు. భక్తులందరూ "ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ" అనే తారక మంత్ర జపంతో గ్రామాన్ని మారుమోగించారు. శోభాయాత్ర పొడవునా భక్తులు కలశంలో బియ్యం సమర్పించి సీతారామచంద్రస్వామి వారి దివ్య అనుగ్రహాన్ని పొందారు. ఈ శ్రీరామ కలశ స్థాపన మరియు శోభాయాత్ర ద్వారా గ్రామానికి ఎంతో శుభం జరుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు. శాస్త్రాల ప్రకారం, చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో వచ్చిన ఈ దివ్య కలశం ఊరిలోకి



ప్రవేశించడం వల్ల గ్రామంలోని సమస్త దోషాలు తొలిగిపోయి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. గ్రామ సరిహద్దుల్లో శాంతి, సుభిక్షత వెల్లివిరిసి, పంటలు సమృద్ధిగా పండి పాడిపంటలతో ఊరు కళకళలాడుతుందని భక్తులు భావిస్తున్నారు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే ఈ పవిత్ర శోభాయాత్ర భక్తులలో ఐకమత్యాన్ని, భక్తిభావాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి తిరుమల లవకుమారాచార్యులు, ఆలయ చైర్మన్ పంతుల లక్ష్మణ్, వైస్ చైర్మన్ జెట్టి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్, ఉప సర్పంచ్ జక్కుల నాగరాజులతో పాటు ఆలయ, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు మరియు కొల్వాయి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్వేజనా సుఖినోభవంతు అనే భావనతో ఈ పవిత్ర వేడుక ప్రశాంతంగా ముగిసింది.

మొబైల్స్‌తో కంటి సమస్యలు.. తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి

డాక్టర్ శ్రీనివాస్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం గోపాలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పాఠశాలకు చెందిన 71 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా,వారిలో 14 మంది దృష్టిలోపంతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,చిన్న వయసులోనే పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను ముందే గుర్తించి అంధత్వాన్ని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.లోపం ఉన్నట్లు తేలిన 14 మంది విద్యార్థులకు త్వరలోనే ప్రభుత్వం తరఫున ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామని,మరింత చికిత్స అవసరమైన వారిని ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తామని పేర్కొన్నారు.నేటి కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లను ఎక్కువగా చూడటం వల్ల కంటి సమస్యలు తలెత్తుతున్నాయని,ఫోన్ వినియోగాన్ని తగ్గించేలా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటరమణ,మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్వాతి,డాక్టర్ శ్రావణ్,ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె. తిరుపతి,ఏఎన్ఎం రవళి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో రెస్టారెంట్లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

జగిత్యాల: **ప్రభాతవార్త:** మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బృందం సోమవారం పలు రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ సందర్భంగా రెస్టారెంట్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులను అధికారులు పరిశీలించారు. తనిఖీలలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, పరిశుభ్రత లోపాలు గుర్తించిన పిఎమ్ ర్, మండి, కింగ్స్ మండి రెస్టారెంట్లపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుని మొత్తం రూ.25,000 వరకు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని రెస్టారెంట్లు, హోటళ్లు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం నిర్వాహకుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయడంతో పాటు, కుళ్లిపోయిన లేదా నాణ్యత లేని



ఆహార పదార్థాలను వినియోగించరాదని హెచ్చరించారు.పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే హోటళ్లు, రెస్టారెంట్లపై మున్సిపల్ శాఖ తరఫున ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీ లలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, రాము, చందు, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముగిసిన హుండీ లెక్కింపు..

ఆదాయం 4లక్షల 72 వేల రూపాయలు.!

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో పూర్తయింది. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధుల సమక్షంలో హుండీలను తెరిచి భక్తులు సమర్పించిన కానుకలను అత్యంత పారదర్శకంగా లెక్కించారు. దేవాదాయ శాఖ చేవట్టిన లెక్కింపులో స్వామివారికి హుండీ ద్వారా రూ. 4,72,507,(నాలుగు లక్షల డెబ్భై రెండు వేల ఐదు వందల ఏడు రూపాయలు) ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు అధికారికంగా వెల్లడించారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో జగిత్యాల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమొగిలి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కిరణ్, ఆలయ రేనావేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే బీర్పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉపసర్పంచ్ ఎనగంటి జితేందర్, ఆలయ ప్రధాన అర్చకులు పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధు చార్యులు, ఆలయ సిబ్బంది రఘు, వెంకటేష్ లతో పాటు తుంగూరు సంతోషి మాత సేవా సమితి సభ్యులు పాల్గొని హుండీ లెక్కింపులో తమ సేవలందించారు. పోలీస్ సిబ్బంది సత్యనారాయణ భద్రత చర్యలను పర్యవేక్షించారు.



ఎన్గల్ గ్రామంలో బ్రిడ్జ్ ల నిర్మాణం చేపట్టాలి

నిరసన దీక్షలో బిజెపి అధ్యక్షులు విజేందర్

చందుర్తి,అక్టోబర్05: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు.సోమవారం గ్రామస్తులతో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏళ్ల గడిచిన వంతెనలు నిర్మాణం చేపట్టకపోగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఊపదుంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం మారిన సమస్యలు తీరకపోగా రైతులు,గీత కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఎన్గల్మామిడిపల్లి, మూడపల్లి,జోగాపూర్ గ్రామాల అనుసంధానాల రహదారుల నిర్మాణలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున



ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.ఈ దీక్షకు మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వేములవాడ కౌన్సిలర్ కుమ్మరి శంకర్,వంగల శ్రీనివాస్ లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు హనుమయ్య చారి.జలంధర్. మనోహర్ రెడ్డి,మల్లేశం, తిరుమల్ రెడ్డి, వంశీ లు పాల్గొన్నారు,

చేపల చెరువు వివాదంపై డిఎస్పీ శ్రీనివాసులు విచార

చందుర్తి : ప్రభాతవార్త

చేపల చెరువు పంచాయతీ స్టేషన్ మెట్లేకడం తో ఆయా గ్రామాల ప్రజలు చెరువు పై జోక్యం చేసుకోవద్దని వేములవాడ డి ఎస్పీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇరు గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. చందుర్తిమండలం కొత్తపేట జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తుర్తి గ్రామాల సరిహద్దు చెరువు గత రెండేళ్లుగా ఆయా గ్రామాల ప్రజల కు వివాదం గా మారింది. మండలంలో కొత్తగా ఏర్పాటైన కొత్తపేట గ్రామం గత పదేళ్లకిందటనూతన పంచాయితీ ని ఏర్పాటు చేశారు. దీంతో రెవెన్యూ పరిధిలో భాగంగా కొత్త పేట శివారులో తీగల కుంట అనే చెరువు ఉంది. దీంతో తమ పంచాయతీ పరిధిలో ఉందని గత ప్రభుత్వం లో ప్రకత్యేక నిధుల తో కొత్తపేట ప్రజలు చెరువు ను అభివృద్ధి చేయడం తో తుర్తి గ్రామస్తులు తమ చెరువు అంటే తమదని గ్రామస్తుల మధ్య వివాదాలు చోటుచేసుకోవడం తో ఒకరిపై ఒకరు స్టేషన్లో పిర్యాదు చేసుకున్నారు. దీంతో రెండేళ్ల కిందట ఇరిగేషన్ శాఖ కొత్తపేట శివారుదే అని చెప్పడం తో తుర్తి గ్రామస్తులు కోర్టు ను అశ్రాయించారు.



దీంతో కోర్టు తుర్తి చెందిన మత్స్య కారులు చేపలు పెంచుకోవచ్చని తీర్పు ఇచ్చింది. దీంతో రెవెన్యూ మాది తమ గ్రామం పరిధిలో ఉందని కొత్తపేట గ్రామస్తులు కోర్టు ను ఆశ్రయించారు. దీంతో చివరిగా కోర్టు తీర్పు ఇచ్చేంత వరకు చెరువు వద్దకు వెళ్లవద్దని డిఎస్పీ తేల్చి చెప్పారు. ఆయన వెంట సి. ఐ రవీందర్, ఎస్సై రమేష్ ఉన్నారు.

పిఆర్సి ని అమలు చేయాలి

చందుర్తి:ప్రభాతవార్త

జీవో 317 బాధితుల విముక్తికి జీవో 190 అమలు చేయాలని.జీవో 25ను సవరించాలిప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత నివారణకు విద్యా వాలంటీర్లను నియమించాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ అన్నారు. సోమవారం చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలన్నారు.2023 జులై నుండి ఇప్పటివరకు మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణం లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకుశాపంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 30 నుండి 35 సంవత్సరాల పాటు ఉద్యోగిగా సేవ చేసిన రిటైర్డ్ అయినా పెన్షనర్ల బెనిఫిట్స్ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలపై ప్రభావం చూపుతున్న జీవో 25 సవరించాల న్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండల టిఆర్టిఎఫ్ నాయకులు ఈగ శ్రీనివాస్, బండ నరసయ్య, బోయినపల్లి మండల అధ్యక్షుడు చిలకపాటి రాజశేఖర్,బోయినపల్లి ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాల ఆరోపణలు

.ప్రజావాణిలో మండల సర్పంచుల ఫిర్యాదు

ప్రభాత వార్త కోనరావుపేట :

కోనరావుపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మండల సర్పంచులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.సర్పంచుల అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు నచ్చిన వారికి ఇళ్ల మంజూరు చేసేందుకు జాబితాలు రూపొందిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.గ్రామసభ తీర్మానాలు, అర్హతలను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా లబ్ధిదారుల జాబితాలు తయారు చేయడం సరికాదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. తాతల నాటి ఇంటి స్థలాలు కలిగి ఉన్న పేదలు, ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గ్రామసభ ఆధారంగా ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని వారు డిమాండ్



చేశారు. సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ఇంటి పరిశీలనకు అధికారులు వస్తే అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదులో సర్పంచులు కొంటెల్లి నాగరాజు అరవిందరావు. బొజ్జ మల్లేశం. స్వామి దాస్. గుండ వెంకటేష్. నాయకులు అనిల్ పాల్గొన్నారు

ఘనంగా సేవ సంకల్ప్ అభియాన్... అంగన్ మిలన్ సేవ.

వీణ వంక,ప్రభాత వార్త:

ప్రధాన మంత్రి మోదీ జన్మదినాన్నీ పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్..అంగన్ మిలన్ సేవా కార్యక్రమములో భాగంగా సోమవారం వీణవంక మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లి,వల్భాపూర్,శ్రీరాములపేట గ్రామాల్లో బిజెపి నేతలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పండ్ల పంపిణీ,ఆరోగ్యం,పోషణ,విద్యావిషయాలను మండల బిజెపి నేతలు అడిగి తెలుసుకొన్నారు.అనంతరం చిన్నారుల పోషణ,ఆరోగ్యం కోసం సేవలందిస్తున టీచర్లకు,ఆశలకు,ఆశయాలకు వారు ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ మాట్లాడుత చిన్నారులకు పోషణ ,ఆరోగ్యం,ప్రాథమిక విద్య పై మోదీ ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.రాబోయే కాలంలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అమృత ప్రభాకర్, మోటము



శ్రీనివాస్, దాదారపు అశోక్, కంకల సంతోష్,ఉడుత కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



బండపల్లిలో జిల్లా విద్యాధికారి విచారణ

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థి పట్ల అసభ్యకరంగా వేధింపులకు గురి చేస్తూ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో ఈ సంఘటనపై జిల్లా విద్యాధికారి మొండయ్య. జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం సోమవారం గ్రామంలో విచారణ చేపట్టారు. విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు గ్రామంలో చర్చనీయంగా మారడంతో అధికారులు విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌందర్య. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం ఉన్నారు.

బోర్ భావికి భూమిపూజ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని 4వ వార్డులో త్రాగు నీటి సమస్య తీర్చడానికి సర్పంచ్ గండి నారాయణ, నాయకులతో కలిసి వార్డు సభ్యులుచెప్యాల శిరీషగణేష్ సోమవారం బోర్ భావికి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ వార్డులో త్రాగు నీటి సమస్య ఉందనివార్డు ప్రజలు తెలపడంతో సర్పంచ్, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయడంతో బోర్ బావికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించడంజరిగిందన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, నాయకులు ఉప్పులూటి గణేష్, మహిపాల్, మనోజ్, అరవింద్, గడ్డంశ్రీనివాస్, కొమురె శంకర్, శ్రీనివాస్, వెంకటేష్, కాలనీ ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో కబడ్డీ విజేతలకు బహుమతులు



వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ రాజన్న సన్నిధిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలుర, బాలికల కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వీక్షి ంచి విజేతలకు బహుమతులు అందజేశారు.బాలికల విభాగంలో కొత్తగూడెం జట్టు ఖమ్మం జట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, బాలుర విభాగంలో నల్గొండ జట్టు వనపర్తి జట్టును ఓడించి విజేతగా నిలిచింది. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజన్న సన్నిధిలో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. యువత సెల్‌ఫోన్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలని సూచించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాలుగు రోజుల పాటు వేములవాడలో పండుగ వాతావరణంలో కబడ్డీ పోటీలు జరిగాయని తెలిపారు. 33 జిల్లాల నుంచి సుమారు 1,300 మందికి పైగా క్రీడాకారులు, కోచ్‌లు, ఫిజియోలు పాల్గొన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, డీఎస్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.